ప్రజాశక్తి
గురువారం 31 అక్టోబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

'సూపర్‌సిక్స్'లో తొలి బోణీ

- నేటి నుంచి మూడు ఉచిత సిలిండర్ల పథకం..
- గ్యాస్ బుక్ చేసుకున్న రెండ్రోజుల్లో నగదు జమ

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్‌సిక్స్‌లో మొదటి హామీ దీపావళి నుంచి అమలులోకి రానుంది. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చే పథకం ప్రారంభమైంది. ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి పార్టీలు సూపర్‌సిక్స్ పేరుతో సంక్షేమ పథకాలను ప్రకటించాయి. ఇప్పటివరకూ పెన్షన్ పెంపు, అన్నా క్యాంటీన్లు.. వంటివి కూటమి ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. ఇవి ప్రచారసభల్లో హామీలుగా ఇచ్చిన వాటిని ఆచరణలో పెట్టారు. ఇప్పుడు దీపావళి నుంచి సూపర్‌సిక్స్‌లో ఒకటైన మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చే పథకం అమలులోకి రానుంది. రేషన్‌కార్డు ఉన్న లబ్ధిదారులకే ఈ పథకం వర్తిస్తుందని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. గురువారం నుంచి గ్యాస్ బుక్ చేసుకున్న వారికి రెండ్రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ కానుంది. ప్రస్తుతం సిలిండర్‌కు రూ.848 జమ కానుంది. సాధారణ వినియోగదారులకు ప్రస్తుతం కేంద్రం ఇచ్చే రూ.21.55 పోను మిగతా నగదు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా వేయనుంది. ఉజ్వల కనెక్షన్ దారులకు కేంద్రం ఇచ్చే రూ.300 సబ్సిడీపోను మిగతా మొత్తం ఖాతాల్లో వేయనుంది. జిల్లాలో 6,82,437 కనెక్షన్లున్నాయి. వీటిలో తెల్లకార్డు ఉన్నవారికే ఉచిత సిలిండర్లు వస్తాయి. ఇక ఏడాదికి మూడు సిలిండర్లు రానున్నాయి. మొదటి సిలిండర్ వచ్చే ఏడాది మార్చిలోపు బుక్ చేసుకోవచ్చు. హడావుడిగా గ్యాస్ అయిపోకుండా బుక్ చేసుకోవాల్సిన అవసరం లేదని గ్యాస్ కంపెనీలు చెబుతున్నాయి. ఉచితంగా వస్తుందని, వెంటనే బుక్ చేసుకోకుంటే సబ్సిడీ రాదనే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఒంగోలు మంగమూరురోడ్డులోని హెచ్‌పి గ్యాస్ మేనేజర్ వాయిజ్ వెల్లడించారు. సిలిండర్ ఖాళీ అయ్యే సమయంలోనే బుక్ చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు.

అదే ఇసుక..అదే మస్కా..!

- కొనసాగుతున్న అక్రమ తవ్వకాలు, తరలింపు
- వైసిపి నేతలను మించిపోతున్న తెలుగుతమ్ముళ్లు

గత వైసిపి ప్రభుత్వ హయాంలో బధిరుల పాఠశాల వెనుక తీసిన ఇసుక అక్రమ గోతులు (ఫైల్)

లారీల ద్వారా టిడిపి నేతలు తరలిస్తున్న ఇసుక

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎన్నికలకు ముందు వైసిపి హయాంలో సాగిన అక్రమ ఇసుక తవ్వకాలపై అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న టిడిపి నేతలు ధ్వజమెత్తారు. నిజనిర్ధారణ కమిటీగా బాపట్ల నియోజకవర్గంలో పర్యటించారు. బేతపూడి వద్ద ఉన్న మూగ, బధిరుల పాఠశాల వెనుక జెసిబిలతో పెద్దపెద్ద గోతులు తీసి ఇసుకను భారీ ఎత్తున అక్రమంగా టిప్పర్ల ద్వారా తరలిస్తున్న వైనం గురించి దుయ్యబట్టారు. ప్రస్తుతం అధికారం టిడిపి చేతిలోకి వచ్చింది. నిన్నటివరకు అక్రమమన్న తెలుగు తమ్ముళ్లకు నేడు అదే ఇసుక తవ్వకాలు సక్రమమై పోయాయి. ఇసుక తవ్వకాలను తామే చేపడుతున్నారు. అధికార యంత్రాంగానికి మస్కా కొడుతూ.. యథేచ్ఛగా ఇసుకను అక్రమంగా తరలిస్తూ.. వైసిపి నేతలను మించిపోతున్నారు.

గత వైసిపి ప్రభుత్వ హయాంలో బేతపూడి వద్ద ఉన్న మూగ, బధిరుల పాఠశాల వెనుక ఉన్న అసైన్డ్ భూములను భారీగా కొనుగోలు చేసిన వైసిపి నేతలు ఇక్కడ నుంచి లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను అక్రమంగా తరలించి కోట్ల రూపాయలను వెనకేసుకున్నారు. ఈ కారణంగా అక్కడ భారీ ఎత్తున గొయ్యిలు ఏర్పడ్డాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఇసుక అక్రమ రవాణానే ప్రధాన అంశంగా టిడిపి నేతలు ప్రచారం సాగించారు. ఎన్నికల్లో టిడిపి విజయం సాధించింది. బాపట్ల నుంచి టిడిపి అభ్యర్థి మంచి మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నికల ముందు వరకు నిర్విరామంగా జరిగిన ఇసుక అక్రమాల తంతును గమనించిన తెలుగు తమ్ముళ్లు వైసిపి నేతలు వేసిన బాటలోనే ప్రస్తుతం బయలుదేరారు. వారు కూడా బాపట్ల మూగ, బధిరుల పాఠశాల వెనుక ఉన్న ఇసుక భూములను తాజాగా కొనుగోలు చేసి ఇసుక అక్రమ తరలింపునకు శ్రీకారం చుట్టారు. పట్టపగలే టిప్పర్ల ద్వారా ఇసుక తరలింపు ప్రారంభించారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎవరికీ కూడా ప్రైవేట్ భూముల్లోని ఇసుక తరలింపునకు అనుమతులు ఇవ్వలేదు. వాగులు, నదుల్లో ▶ 3లో

పశువులు మేపేందుకు వెళ్లి..

వాగులో చిక్కుకొని ఇద్దరు మృతి

ఆదిలక్ష్మి (ఫైల్)

ప్రజాశక్తి-టంగుటూరు

పశువులు మేపేందుకు వెళ్లి.. ముసి వాగులో పడి ఇద్దరు మృతి చెందిన ఘటన బుధవారం వెలుగు చూసింది. మండలంలోని కారుమంచి గ్రామం వెంబడి ఉన్న ముసీ వాగు వద్దకు పశువులను మేపేందుకు గ్రామానికి చెందిన గడియం ఆదిలక్ష్మి(42), మల్లవరపు సుబ్బారెడ్డి (55) వెళ్లారు. పశువులను మేపే క్రమంలో గేదెలు ఏరు ఆవలి వైపునకు వెళ్లాయి. గేదెలను తోలుకురావడానికి గడియం ఆదిలక్ష్మి ముసీవాగులోకి దిగారు. వాగు ప్రవాహంలో ఆదిలక్ష్మి కొట్టుకుపోతుండటాన్ని సుబ్బారెడ్డి గమనించారు. ఆమెను కాపాడేందుకు ముసీ వాగులోకి దిగగా ఆ ప్రవాహంలో ఆయన కూడా కొట్టుకుపోయారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు టంగుటూరు ఎస్ఐ నాగమల్లీశ్వరరావుకు సమాచారం అందించారు. సంఘటనాస్థలాన్ని ఎస్ఐ తో పాటు టంగుటూరు తహశీల్దార్ ఆంజనేయులు పరిశీలించారు. గడియం ఆదిలక్ష్మి మృతదేహం నీటి అడుగు భాగంలో ఉండగా బయటకు తీసుకొచ్చారు. గడియం ఆదిలక్ష్మి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు జిజిహెచ్‌కు తరలించారు. మల్లవరపు సుబ్బారెడ్డి కోసం గజ ఈతగాళ్లు గాలించగా.. ఆయన మృతదేహం కనపడటంతో వాగు బయటకు తీసుకొచ్చారు. వీరిద్దరి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

కూటమి నేతలు

సమన్వయంతో ముందుకెళ్లాలి

- జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- జగన్ అక్రమాస్తులు ప్రజలకు పంచాలి..
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లాలో ఎన్‌డిఎ కూటమి నేతలు సమన్వయంతో ముందుకెళ్ళాలని సూచించినట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక భాగ్యనగర్‌లోని టిడిపి ఒంగోలు పార్లమెంట్ కార్యాలయంలో బుధవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి ఒంగోలు పార్లమెంట్ సమన్వయ కమిటీ సమావేశం 2 గంటల పాటు ఉత్సాహంగా సాగిందని, సమావేశంలో ఆయా పార్టీల మధ్య సమన్వయం, నియోజకవర్గాలలో నెలకొన్న సమస్యలు, భవిష్యత్తులో అభివృద్ధికి ప్రణాళికలపై చర్చించామన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు సూచించారన్నారు. కేంద్రంలో మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ కూటమి, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రజల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. విభజన సమయంలో 7 జిల్లాలు వెనుకబడిన జిల్లాలుగా ఉన్నాయని, ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో ▶ 3లో

కార్మికుల అక్రమ తొలగింపుపై..

దద్దరిల్లిన కౌన్సిల్

- అండగా వైసిపి..
- తొలగించాలని టిడిపి..
- కౌన్సిల్ హాలు వద్ద కార్మికుల ఆందోళన
- విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్

కార్మికుల పక్షాన మాట్లాడుతున్న వైస్ ఛైర్మన్ ఇస్మాయిల్

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో ఇంజినీరింగ్, పారిశుధ్య విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల్లో కొందరిని అక్రమంగా తొలగించారు. అధికార పార్టీ ఒత్తిడితో ఈ అక్రమ తొలగింపులు జరిగాయి. మున్సిపల్ అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారారు. తొలగింపబడ్డ కార్మికులంతా గత 15 రోజులుగా ఆందోళన చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం నాడు మార్కాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం స్థానిక పొట్టి శ్రీరాములు కౌన్సిల్ హాలులో ఛైర్మన్ చిర్లంచెర్ల ▶ 3లో

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐఏ 21/2023 ఇన్ ఎఫ్.డి.పి 02/2024

గంధే సరస్వతి మరియు ఇతరులు
..పిటిషనర్స్ / వాదులు
వర్సస్
గంధే సుబ్బలక్ష్మమ్మ మరియు ఇతరులు
.. రెస్పాండెంట్లు / ప్రతివాదులు

టు,

రెస్పాండెంట్లు / ప్రతివాదుల చిరునామా

R2) గంధే రమేష్ తండ్రి లేట్ గంధే గాలయ్య, వయస్సు 57 సం.లు, హిందూ, లెక్చరర్, పలుగుంటి పల్లె గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా, ప్రస్తుతం: 45- 26ఎ-12ఈ, ఆదర్శనగర్, జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజి, కర్నూలు.
R3)గంధే మల్లేశ్వరి తండ్రి లేట్ గంధే గాలయ్య, వయస్సు 55 సం.లు, హిందూ, గృహిణి, పలుగుంటి పల్లె గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా, ప్రస్తుతం: అశోక్ నగర్, కర్నూలు
R4)గంధే శివకుమారి తండ్రి లేట్ గంధే గాలయ్య, వయస్సు 52 సం.లు, హిందూ, గృహిణి, పలుగుంటి పల్లె గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా, ప్రస్తుతం: అశోక్ నగర్, కర్నూలు టౌన్, కర్నూలు.
R5)గంధే మంగమ్మ భర్త గంధే చిన్న వెంకటసుబ్బయ్య, వయస్సు 65 సం.లు, హిందూ, వ్యవసాయం, పలుగుంటి పల్లె గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.
R6)గంధే వెంకటేశ్వర్లు తండ్రి లేట్ గంధే చిన్న వెంకటసుబ్బయ్య, హిందూ, వ్యవసాయం, వయస్సు 48 సం.లు, పలుగుంటి పల్లె గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.
R7)గంధే వెంకటరమణ తండ్రి లేట్ గంధే వెంకటేశ్వర్లు, వయస్సు 47 సంవత్సరాలు, వ్యవసాయం, పలుగుంటి పల్లె గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.
R8)గంధే మల్లికార్జున తండ్రి లేట్ గంధే చిన్న వెంకటసుబ్బయ్య, హిందూ, వయస్సు 46 సం.లు, వ్యవసాయం, పలుగుంటి పల్లె గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.
R9)గంధే సత్యనారాయణ తండ్రి లేట్ గంధే చిన్న వెంకటసుబ్బయ్య, హిందూ, వ్యవసాయం, వయస్సు 45 సం.లు, పలుగుంటి పల్లె గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.
R11)ఏ పుల్లయ్య నాయుడు తండ్రి లేట్ వెంకటయ్య, హిందూ, వయస్సు 65 సం.లు, కిసాన్ నగర్, ఇంటి నెం: 8-7-331-5-1, బి క్యాంప్ పోస్టు, కర్నూలు.
R12)ఏ వెంకటేశ్వర్లు తండ్రి లేట్ వెంకటయ్య, హిందూ, వయస్సు 50 సం.లు, ఇంటి నెం: 86-357 ఎఫ్.సి.వై కాలనీ, బి క్యాంప్, కర్నూలు.
R13)ఎ.లక్ష్మీదేవి భర్త వెంకటసుబ్బయ్య, వయస్సు 62 సం.లు, హిందూ, గృహిణి, ఇంటి నెం: డి3, పోలీస్ క్వార్టర్స్, కొత్తపేట, కర్నూలు.
R14)జి సరస్వతి భర్త లేట్ జి నారాయణ, వయస్సు 55 సం.లు, గృహిణి, ఇంటి నెం :7- 137(4), గాజులపల్లిమెట్ట,మహానంది మండలం,నంద్యాలజిల్లా.
R15)జి పద్మావతి భర్త జి శంకరయ్య, హిందూ, గృహిణి, వయస్సు 53 సం.లు, ఇంటి నెం: 7-137(4), గాజులపల్లి మెట్ట, మహానంది మండలం, నంద్యాల జిల్లా.
R16)ఏ పార్వతి భర్త హేమేశ్వర్ రెడ్డి, హిందూ, గృహిణి, వయస్సు 48 సం.లు, ఇంటి నెం: 93-13- 13, తాండ్రపాడు గ్రామం, బీసీ కాలనీ, సుంకాలమ్మ గుడి దగ్గర, కర్నూలు.

పై నెంబర్ ఫైనల్ డిక్రీ పిటిషన్ లోని పిటిషనర్లు / వాదులు ఫైనల్ డిక్రీ పరిహారం పొందగోరి మీపై పిటిషన్ దాఖలు చేసినందున సదరు పిటిషన్ లో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా తేదీ 07-11-2024వ తేదీ యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు ద్వారా గాని మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు ఫైనల్ డిక్రీ పిటిషన్ విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం: గిద్దలూరు
తేదీ: 31-10-2024 ఇట్లు

కుమారి హజరాంబి,
పిటిషనర్స్ /వాదుల తరపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ : 9849269526

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.03/2024
IN
O.S.405/2021

బొంతల వెంకట నారాయణ గుప్త .. డిక్రీ హోల్డర్
ఎదిరి
మంచికంటి వెంకట రంగసుబ్బరాయుడు ..జె.డి.ఆర్

టు,

జె.డి.ఆర్ చిరునామా

మంచికంటి వెంకట రంగసుబ్బరాయుడు
తండ్రి శ్రీనివాసరావు, 47 సంవత్సరాలు,
హిందూ, వ్యాపారం, నక్కవారి వీధి,
బేస్తవారిపేట గ్రామం మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

ఈ.పి. షెడ్యూలు దాఖల స్థిరాస్థులను జప్తు చేయించి వేలం వేయు నిమిత్తం డిక్రీ హోల్డర్ అమలు అర్జీని దాఖలు చేసుకొని వున్నందున సదరు విషయమై నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల 15-11-2024వ తేదిన ఉదయం 10:30 గం.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనియెడల నీ పరోక్షమందు సదరు పిటిషన్ ను విచారించి తీర్మానము చేయబడునని నీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతిన //

స్థలం : గిద్దలూరు
తేదీ : 30-10-2024 ఇట్లు

శ్రీ యస్.వి.నాగేంద్రబాబు,
డిహెచ్ఆర్ పరం అడ్వకేట్,
గిద్దలూరు.

నోటీసు

కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. NO: 992/2024
O.S. NO. 183/2022

షేక్ కూటగుండ్ల మహమ్మద్ రసూల్ పిటీషనర్..వాది
షేక్ మస్తాన్ బీ & ఇతరములు
రెస్పాండెంట్స్-ప్రతివాదులు

To

R1): షేక్ మస్తాన్ బీ W/o నాయబ్ రసూల్ @ కూటా గుండ్ల నాయబ్ రసూల్ D.no% 2-114-3, పాతూరు, కనిగిరి నగర పంచాయతీ & మండలం, ప్రకాశం జిల్లా.
R2): షేక్ నాయబ్ రసూల్ @ కూటాగుండ్ల నాయబ్ రసూల్ S/o లేట్ మస్తాన్ సాహెబ్ @ కూటాగుండ్ల చిన మస్తాన్ సాహెబ్, R/o D.No. 2-114-3, పాతూరు, కనిగిరి నగర పంచాయతీ & మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

పై నెంబరు IA లో రెస్పాండెంట్స్ అయిన మీరు నోటీసులు పేపర్ ద్వారా జారీ చేయు నిమిత్తం తేదీ 13-12-2024 కి వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు ఉదయం గం10.30 ని.లకు మీరు కానీ, మీ అడ్వకేట్ ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల ఆరోజు మీ పరోక్షము నందు విచారించి తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

Place : కనిగిరి
Date: 30.10.2024. ఇట్లు

అన్నపురెడ్డి బాల్ రెడ్డి,
వాది తరపు న్యాయవాది,
కనిగిరి, ప్రకాశం జిల్లా.
Cell : 9293335550

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.38/2020
IN
O.S.347/2007

తాళ్ళ నాగమ్మ (పోతి) వారసులు
తాళ్ళ ప్రసాదు వగైరాలు .. డిక్రీ హోల్డర్స్
ఎదిరి
వల్లపురెడ్డిచిన్న రోశన్న (పోతి) వారసులు
వల్లపురెడ్డి వెంకటలక్ష్మమ్మ వగైరాలు ..జె.డి.ఆర్స్

టు,

1వ జెడిఆర్ :
వల్లపురెడ్డి వెంకటలక్ష్మమ్మ భర్త లేట్ చిన్న రోశన్న, హిందు, వయస్సు 76 సం.లు, జిరాయితి,

4వ జెడిఆర్ :
వల్లపురెడ్డి గోపాల్ తండ్రి లేట్ చిన్న రోశన్న, హిందు, వయస్సు 53సం.లు, ప్రవేటు ఉద్యోగం, ఇరువురు ఆకవీడు గ్రామము, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

ఈ.పి. షెడ్యూలు దాఖల స్థిరాస్థులను జప్తు చేయించి వేలం వేయు నిమిత్తం డిక్రీ హోల్డర్స్ అమలు అర్జీని దాఖలు చేసుకొని వున్నందున షెడ్యూలు ఆస్థులను జప్తు చేయుటలో మీకేమైన ఆక్షేపణలు వున్న యెడల 21-11-2024వ తేదిన ఉదయం 10:30 గం.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విచారించి తీర్మానము చేయబడునని మీకు తెలియజేయడమైనది

// కోర్టు వారి అనుమతిన //

స్థలం : గిద్దలూరు
తేదీ : 30-10-2024 ఇట్లు

శ్రీ యస్.వి.నాగేంద్రబాబు,
డిహెచ్ఆర్స్ పరం అడ్వకేట్,
గిద్దలూరు.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 13/2022

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎడిబి), బ్రాంచ్, ధర్మాజీగూడెం, రి.బై. ఇట్స్ బ్రాంచి మేనేజర్, లింగపాలెం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ ....వాది
Vs.
గోనుగుంట పెద్దన్న ....ప్రతివాది

ప్రకటన.

To

గోనుగుంట పెద్దన్న S/o శ్రీరాములు,
R/o డోర్ నెం 14-89 (old), 14-122 (New)
రాజ రాజేశ్వరి రైస్ మిల్ దగ్గర, పాటిమీద, సంజీవ నగర్, అద్దంకి టౌన్ మరియు మండలం., ప్రకాశం జిల్లా (old), బాపట్ల జిల్లా (new)

వాది మీ పై దాఖలు చేసిన పై దావాలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు నోటీసులును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ దావా ను తేది : 02-12-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగాగాని, వకీలు ద్వారాగాని హాజరై పైదావాలో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని యెడల పైదావాను మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియజేయడ మయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్ బాబు.
వాది తరుపు న్యాయవాదులు.
అద్దంకి

దాసలపల్లిలో గ్రామసభ

ప్రజాశక్తి- హనుమంతునిపాడు

భూముల రీసర్వేలో చోటు చేసుకున్న సమ్యలను పరిష్కరిం చేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు దిలీప్‌కుమార్ తెలీఇపారు. మండల పరిధిలోని దాసల్లపల్లి గ్రామంలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 47 మంది అర్జీలు అందజేసినట్లు తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ తహశీల్దారు కిషోర్ కుమార్ రెడ్డి,మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ సర్వేయర్ లక్ష్మీ నారాయణ ,శ్రీనివాసరెడ్డి ,అజీష్, గ్రామ రెవెన్యూ అధికారి పరశు రాము, టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి , చీకటి వెంకటసుబ్బయ్య , దాసళ్ళపల్లి గ్రామ సర్పంచి ఎల్లావుల రాజమ్మ, కష్ణా రెడ్డి పాల్గొన్నారు.

రాయితీపై శనగ విత్తనాలు

తాళ్ళూరు : రైతులకు 25 శాతంపై రాయితీ శనగ విత్తనాలు అందజేస్తున్నట్లు ఎఒ బి. ప్రసాద్‌రావు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎఒ మాట్లాడారు. శనగ విత్తనాలు కావాల్సిన రైతు సేవా కేంద్రాల వద్ద ఆధార్ కార్డు, పొలం పాస్‌పుస్తకం జిరాక్స్ కాఫీలు తీసుకెళ్లి విఎఎల ద్వారా తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విఎఎలు జ్యోతి, సుష్మ, సుల్తాన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया — भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : ఋణగ్రహీత : 1) శ్రీ సింగరాజు లక్ష్మణ్ కుమార్, తండ్రి : సుబ్బారావు, డి.నెం. 19-7-31, ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గర, బండ్లమిట్ట, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523001. **2) శ్రీ సింగరాజు సుబ్బారావు,** తండ్రి : శ్రీ హనుమంతరావు, డి.నెం. 19-7-31, ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గర, బండ్లమిట్ట, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523001. **3) శ్రీ సింగరాజు లక్ష్మణ్ కుమార్,** తండ్రి : సుబ్బారావు, ఫ్లాట్ నెం. 101, గ్రౌండ్ ఫ్లోర్, ఎస్. రాంబాబు టవర్స్, సర్వే నెం. 564, కొత్తపట్నం రోడ్డు, కార్తికేయ నగర్, కొప్పోలు, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్, ప్రకాశం జిల్లా - 523002. **4) శ్రీ సింగరాజు సుబ్బారావు,** తండ్రి : శ్రీ హనుమంతరావు, ఫ్లాట్ నెం. 101, గ్రౌండ్ ఫ్లోర్, ఎస్. రాంబాబు టవర్స్, సర్వే నెం. 564, కొత్తపట్నం రోడ్డు, కార్తికేయ నగర్, కొప్పోలు, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్, ప్రకాశం జిల్లా - 523002.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ సింగరాజు లక్ష్మణ్ కుమార్ గారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 28-06-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 03-07-2023** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎఆర్‌బి బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 28-06-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (చట్టంలోని సెక్షన్ 13 (8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది)

షెడ్యూల్ ఆస్తి

1. తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి :
శ్రీ సింగరాజు లక్ష్మణ్ కుమార్ గారి పేరిట ప్రకాశం జిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్, కొప్పోలు, కార్తికేయ నగర్, కొత్తపట్నం రోడ్డు, కొప్పోలు గ్రామ సర్వే నెం. 564 వద్ద మొత్తం 473.77 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము నందు నిర్మించిన ఎస్.రాంబాబు టవర్స్ నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 35.44 చ॥గ॥ల ఆస్తితో పాటు బిల్ట్ అప్ ఏరియా 1150 చ॥అ॥లు (900 చ॥అ॥లు ప్లింత్ ఏరియా, 100 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 60 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా) విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. 101కి చెందిన నివాస ఫ్లాట్. **స్థలమునకు హద్దులు : తూర్పు :** ఇదే సర్వే నెంబర్‌కి చెందిన మిగిలిన ఆస్తి, **దక్షిణం :** మన్నెం శేషమ్మ, వెంకట సురేష్ బాబు మరియు ఉల్లంగుల భారతి గార్లకి చెందిన ఆస్తి, **పడమర :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** సింగరాజు శ్రీలక్ష్మి గారి ఆస్తి, **రెసిడెన్షియల్ ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము, **పడమర :** కారిడార్ మరియు ఫ్లాట్ నెం. 102కి కామన్ వాల్.

తేది : 29-10-2024 **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया — भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : ఋణగ్రహీత : 1) శ్రీ గోపిశెట్టి సాయి కృష్ణ, తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం. 20-1-20, టిబి రోడ్డు, బండ్లమిట్ట, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523001. **2) శ్రీమతి గోపిశెట్టి బుజ్జమ్మ,** భర్త : వెంకటేశ్వరరావు, డి.నెం. 20-1-20, టిబి రోడ్డు, బండ్లమిట్ట, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523001. **3) శ్రీ గోపిశెట్టి సాయి కృష్ణ,** తండ్రి : వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం. 103, గ్రౌండ్ ఫ్లోర్, ఎస్ రాంబాబు టవర్స్, సర్వే నెం. 564, కొత్తపట్నం రోడ్డు, కార్తికేయ నగర్, కొప్పోలు, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్, ప్రకాశం జిల్లా - 523002. **4) శ్రీమతి గోపిశెట్టి బుజ్జమ్మ,** భర్త : వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం. 103, గ్రౌండ్ ఫ్లోర్, ఎస్ రాంబాబు టవర్స్, సర్వే నెం. 564, కొత్తపట్నం రోడ్డు, కార్తికేయ నగర్, కొప్పోలు, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్, ప్రకాశం జిల్లా - 523002.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ గోపిశెట్టి సాయి కృష్ణ గారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 28-06-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 03-07-2023** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎఆర్‌బి బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 28-06-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (చట్టంలోని సెక్షన్ 13 (8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది)

షెడ్యూల్ ఆస్తి

1. తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి :
శ్రీ గోపిశెట్టి సాయి కృష్ణ గారి పేరిట ప్రకాశం జిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్, కొప్పోలు, కార్తికేయ నగర్, కొత్తపట్నం రోడ్డు, కొప్పోలు గ్రామ సర్వే నెం. 564 వద్ద మొత్తం 473.77 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము నందు నిర్మించిన ఎస్.రాంబాబు టవర్స్ నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 40.00 చ॥గ॥ల ఆస్తితో పాటు బిల్ట్ అప్ ఏరియా 1150 చ॥అ॥లు (900 చ॥అ॥లు ప్లింత్ ఏరియా, 100 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 60 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా) విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. 103కి చెందిన నివాస ఫ్లాట్. **స్థలమునకు హద్దులు : తూర్పు :** ఇదే సర్వే నెంబర్‌కి చెందిన మిగిలిన ఆస్తి, **దక్షిణం :** మన్నెం శేషమ్మ, వెంకట సురేష్ బాబు మరియు ఉల్లంగుల భారతి గార్లకి చెందిన ఆస్తి, **పడమర :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** సింగరాజు శ్రీలక్ష్మి గారి ఆస్తి, **రెసిడెన్షియల్ ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** కారిడార్, లిఫ్ట్ మరియు మెట్లు, **దక్షిణం :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము.

తేది : 29-10-2024 **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

అదే ఇసుక..అదే మస్కా..

(మొదటిపేజీ తరువాయి)

సొంత అవసరాలకు ట్రాక్టర్లు, టైరుబండ్ల ద్వారా ఇసుక తీసుకెళ్లవచ్చని చెప్పారు. కానీ టిప్పర్ల ద్వారా క్యూ కట్టి మరీ ఇసుక అక్రమంగా తరలిస్తున్నా ఆపేవారెవరూ లేకుండా పోయారు.

ఇసుక అక్రమ తరలింపుల్లో టిడిపికి చెందిన ప్రజాప్రతినిధులు, నేతలు ఎవరు కూడా ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ పాల్గొనవద్దని సిఎం చంద్రబాబు పదేపదే చెబుతూ వస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో వారు చేసిన తప్పిదాలను మనం కూడా చేస్తే వారికి, మనకు తేడా ఉండదని చెప్పారు. కానీ సిఎం చెప్పినవేవీ కూడా తెలుగుతమ్ముళ్ల చెవికెక్కడం లేదు. ఇసుక అక్రమ తరలింపులో తెలుగు తమ్ముళ్లు వైసిపి నేతలను మించిపోతున్నారు. జిల్లాలోని సముద్రతీరంతో పాటు అటు గుండ్లకమ్మ, ఇటు కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో తమకు అనువైన చోటల్లా ఇసుక అక్రమ తరలింపునకు పాల్పడుతున్నారు. గడిచిన ఐదేళ్ళ కాలంలో వైసిపి వారు ఏవిధంగా ఇసుక అక్రమంగా తరలించారో ప్రత్యక్షంగా చూసి ఉన్న క్రమంలో ఆ విధానాన్నే టిడిపి వారు కూడా కొనసాగిస్తున్నారు. కొన్ని చోట్ల గతంలో ఇసుక అక్రమాలకు పాల్పడినవారు ప్రస్తుతం టిడిపిలో చేరి దందా కొనసాగిస్తుండగా మరికొందరు టిడిపి నేతలను అడ్డం పెట్టుకుని ఇసుక అక్రమాలకు పాల్పడుతున్నారు. ప్రజాప్రతినిధులుగా ఉన్నవారు కూడా తమ ప్రాంతంలో రాజకీయ ఆర్థిక అవసరాలకు ఇసుక సొమ్ము ఉపయోగపడుతుంది అన్నట్లుగా అనుయాయులను ఏమీ అనలేక మౌనం దాలుస్తున్నారు.

దద్దరిల్లిన కౌన్సిల్

(మొదటిపేజీ తరువాయి)

బాలమురళీక్రిష్ణ అధ్యక్షతన బుధవారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశం ఆసాంతం తొలగించిన కార్మికులపై చర్చ సాగింది. కార్మికులకు అండగా వైసిపి నిలబడగా... టిడిపి మాత్రం తొలగించాలని పట్టుబట్టింది. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కమిషనర్ డివిఎస్ నారాయణకు సమావేశంలో వినతిపత్రం అందించారు. ఏ ఒక్కరినీ తొలగించినా ఊరుకునేది లేదన్నారు. దీనిపై టిడిపికి చెందిన 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య కార్మికుల తొలగింపును సమర్ధించారు. 'ఇది మా ప్రభుత్వం... మాకు అనుకూలమైన వారిని విధుల్లోకి తీసుకుంటాం' అని చెప్పారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ ఘాటుగా స్పందించారు. ఆయనతో పాటు వైసిపికి చెందిన 5వ వార్డు కౌన్సిలర్ ముంగమూరి శ్రీనివాసులు కూడా గొంతు కలిపారు. టిడిపి కౌన్సిలర్ నాలి కొండయ్యకు కౌంటర్ ఇచ్చారు. తమ కౌన్సిల్‌లో ఏ ఒక్కరినీ తొలగించలేదన్నారు. కార్మికుల విషయంలో రాజకీయ విపక్షలు పనికిరావన్నారు. నాలి కొండయ్య గతంలో ఏడుగురిని తొలగించారని చెప్పగా... అందుకు వైసిపి కౌన్సిలర్లు ప్రతిగా స్పందించారు. కార్మికుడు కోలా వెంకటేశ్వర్లు చనిపోవడం జరిగిందన్నారు. తాము తొలగించలేదన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కౌన్సిల్ తీర్మానం కూడా చేసిందని వైసిపి కౌన్సిలర్లు గుర్తు చేశారు. మరో ఆరుగురు తొలగించిన వారు ఉన్నారు కదా..? అని కొండయ్య మాట్లాడారు. దానికీ వైస్ చైర్మన్ ఇస్మాయిల్ సమాధానం ఇచ్చారు. టిడిపి ప్రభుత్వం వస్తేనే పనిలోకి వస్తామని, వైసిపి ప్రభుత్వంలో పనిచేయమని చెప్పడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఏ ఒక్కరినీ తొలగించలేదని గుర్తు చేశారు. మార్కాపురం మున్సిపాలిటీలో మరో 40 మంది వరకు కార్మికులు అవసరమని తాము గతంలో ప్రతిపాదనలు పంపామని, మీ ప్రభుత్వంలో కొత్తగా కార్మికులను విధుల్లోకి తీసుకునేందుకు అనుమతి తెచ్చుకోవాలని సూచించారు. అంతేగానీ... పాతికేళ్లుగా విధుల్లో కొనసాగుతున్న కార్మికులను తొలగిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. తొలగించిన వారంతా ఆప్కాస్‌లో ఉన్నారని గుర్తు చేశారు. గతంలో కార్మికులు సొసైటీల ద్వారా పనిచేసే వారని, వైఎస్ జగన్ కార్మికులకు తొలగింపు ఇబ్బంది తలెత్తకూడదని ఆప్కాస్‌ను తీసుకొచ్చి మంచి పనిచేశారని వైసిపి కౌన్సిలర్లు కితాబిచ్చారు. మున్సిపల్ అధికారులు కూడా చట్ట ప్రకారం నడుచుకోవాలన్నారు. కార్మికులకు ఫోన్ చేసి విధుల్లోకి రావద్దని చెప్పడం సరికాదని వైసిపి కౌన్సిలర్లు హెచ్చరించారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న 21 మంది కార్మికులతో పాటు పారిశుద్ధ్య విభాగంలో తొలగించిన వారినీ విధుల్లోకి తీసుకోవాలని వైసిపి కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.

తొలగించిన కార్మికుల స్థానంలో కొందరిని విధుల్లోకి తీసుకుని పనులు చేయిస్తున్నారని, కనీసం కౌన్సిల్‌కు సమాచారం కూడా లేదని వైసిపి కౌన్సిలర్లు ఆరోపించారు. దీనిపై కమిషనర్ నారాయణ స్పందించారు. కొత్త వారితో పనులు చేయించుకుంటున్న విషయం తెలియదన్నారు. ఆ విధంగా పనులు చేయించుకున్నా.. వారికి ఒక్క రోజు జీతం కూడా కౌన్సిల్ ఆమోదం లేకుండా ఇవ్వలేమన్నారు.

ఓ వైపు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుండగా సిఐటియు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు కౌన్సిల్ హాలు వద్ద బైఠాయించారు. సిఐటియు నేతలు డి.సోమయ్య, డికెఎం రఫి తదితరులు ఆందోళనకు మద్దతు పలికారు. అక్రమంగా కార్మికులను తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. కమిషనర్ డివిఎస్ నారాయణ కార్మికుల పొట్టగొట్టేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో చైర్మన్ చిర్లంచెర్లతో పాటు వైసిపి కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యుల్లో గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, పఠాన్ అమీరుల్లాఖాన్, సీనియర్ కౌన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, బుశ్శెట్టి నాగేశ్వరరావు తదితరులు కార్మికుల వద్దకు వచ్చారు. కమిషనర్ నారాయణ కూడా రాక తప్పలేదు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. మస్టర్లు వేయాలని కోరారు. కార్మికులు విధుల్లోకి వస్తామని చెబుతున్నా.. రిజిష్టర్‌లో ఆఫ్‌సెంట్ వేయడం ఏమిటన్నారు. నియంతలా వ్యవహరించొద్దని హెచ్చరించారు. రెండు, మూడు రోజుల్లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కార్మిక సంఘాల నేతలు, మున్సిపల్ పాలపక్షం కలిసి వెళ్లి చర్చిద్దామని, కార్మికులకు అన్యాయం చేయబోమని కమిషనర్ నారాయణ చెప్పారు. ఎమ్మెల్యే కందులను కలిసేందుకు తమకు అభ్యంతరం లేదని కార్మిక సంఘాల నేతలు చెప్పారు.

అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కొద్దిసేపు జరిగింది. కొండేపల్లి రోడ్డులోని 234 చ.గ స్థలములో ముస్లిం సామాజికవర్గం అవసరాల కోసం కేటాయించాలని వైసిపికి చెందిన కౌన్సిలర్లు షేక్ సలీం, షేక్ చిన్న షెక్షావలి, షేక్ భాను, మొఘల్ సిరాజ్‌తుల్లాబేగ్ తదితరులు డిమాండ్ చేశారు. ఇదే అంశాన్ని అప్పటికే టేబుల్ అజెండాగా తీసుకువచ్చారు. దీన్ని ఇప్పటికిప్పుడు ఆమోదించడం సరికాదని కమిషనర్ నారాయణ సమాధానం ఇచ్చారు. ఎందుకు కుదరదని ముస్లిం వర్గానికి చెందిన కౌన్సిలర్లు వాదించారు. గతంలో రహదారుల మధ్యలో ఎందరో విగ్రహాలు పెట్టారని, ఏకంగా గుడులు కూడా కట్టుకున్నారని, దానికి లేని అభ్యంతరం తమవద్దకు రాగానే ఇలా నిబంధనలు అడ్డు వస్తాయా.? అంటూ కొందరు అసహనం వ్యక్తం చేశారు. ఆ స్థలాన్ని తమ అవసరాలకు కేటాయించాల్సిందేనని కోరారు. మరో వారంలో సమావేశం జరుపుదామని, ఆ సమావేశంలో ఆమోదించుకోవచ్చని కమిషనర్ నారాయణ సూచించారు. ప్రస్తుత అజెండాను కూడా ఆ సమావేశంలోనే ఆమోదించాలని వైసిపి వర్గం కోరడంతో సమావేశం వాయిదా పడింది.

సమన్వయంతో ముందుకెళ్లాలి

(మొదటిపేజీ తరువాయి)

చేర్చామన్నారు. తద్వారా ప్రకాశం జిల్లాకు కేంద్ర నిధులు, ఐదేళ్ళ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రకాశం జిల్లా కర్నూలు, గుంటూరు, నెల్లూరు జిల్లాల నుంచి ఏర్పడినా పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేదన్నారు. ప్రకాశం జిల్లాను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి పథకాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత వైసిపి హయాంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తయితే ప్రకాశం జిల్లాతో పాటు నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాలలోని ప్రజలకు తాగునీరు, సాగునీరు లభించేదన్నారు. మంగళవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల నాయుడు వెలిగొండ ప్రాజెక్ట్‌ను సందర్శించి నిర్మాణ పనులను త్వరిగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. దొనకొండలో ప్రభుత్వ భూమి ఉందని, మెరుగైన పారిశ్రామిక విధానంలో అమలు చేస్తామన్నారు. 30 నుంచి 70 శాతం రాయితీలో పరిశ్రమ స్థాపనకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా దొనకొండ నుంచి ప్రధాన రైలు మార్గం ఏర్పాటు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో 8 నియోజకవర్గాలలో ఆరు నియోజకవర్గాలలో కూటమి ఎమ్మెల్యేలు ఉన్నారని, దర్శి, యర్రగొండపాలెంలో ఎమ్మెల్యేలు లేకపోయినా అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గాలలో ప్రజల అవసరాలు తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధులు, సచివాలయాలు, వాలంటీర్ల శాఖమంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఒంగోలు, గిద్దలూరు, సంతనూతలపాడు, కందుకూరు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, ముత్తుముల అశోక్ రెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజి, దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జిలు గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్ బాబు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి నాయకులు యానం చిన్నయోగయ్య యాదవ్, బొద్దులూరి ఆంజనేయులు పాల్గొన్నారు.

జగన్ అక్రమాస్తులను ప్రజలకు పంచాలి

వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అక్రమాస్తులను ప్రజలకు పంచాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ కుటుంబం గొడవ నడిరోడ్డుకు తెచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఆయన విమర్శించారు. వైఎస్ కుటుంబ గొడవలపై పాత్రికేయులు ప్రశ్నించగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందిస్తూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏమి చేశారో, ఎలా చేశారో కేబినెట్‌లోని మంత్రులకు కూడా తెలియదన్నారు. అప్పుడు వైఎస్ అక్రమార్జన విషయం ఇప్పుడు బయట పడుతుందన్నారు. ఆస్తుల గొడవల వల్ల ఒక రాజకీయ పార్టీ సర్వ నాశనం అయిందని తెలిపారు. దాదాపు 15 ఏళ్లుగా మంత్రిగా, ఎమ్మెల్యేగా పనిచేశానని మా ఆస్తులు ఇంకా కరిగిపోయాయని, వైయస్సార్ ఫ్యామిలీ ఆస్తులు మాత్రం అంతకంతకు పెరిగిపోతున్నాయన్నారు. ప్రజల సొమ్మును అడ్డంగా దోచిన ఫలితంగానే ఇప్పుడు ఆస్తులు గొడవమొదలైందని, పంపకాల మధ్య తేడా వచ్చేసరికి ప్రతిపక్షాల మీదకు నెట్టేస్తున్నారని విమర్శించారు. వైఎస్ కుటుంబ ఆస్తులపై ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేదన్నారు. తల్లి, కూతురు, కొడుకు ఆస్తులపై గొడవ సిగ్గుగా ఉందని, కుటుంబం సమస్యను రాజకీయ సమస్యగా మార్చారని విమర్శించారు. .కేంద్ర ప్రభుత్వం జగన్ ఆస్తులను ప్రజలకు పంచాలని, అప్పుడే గొడవలు తగ్గుతాయని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచించారు.

ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను వివరించాలి

ప్రజాశక్తి-మద్దిపాడు

ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికీ వివరించాలని డ్వామా పీడీ జి.జోసెఫ్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులకు బుధవారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ మొదటగా ఇంకుడు గుంతలో ఎక్కడ అవసరమో గుర్తించాలన్నారు. ఏపీడి వెంకటస్వామి, ఎంపీడీవో జ్యోతి, ఏపీవో ధనుంజయ వర్మ, ఈవోఆర్డీ రఘుబాబు పాల్గొన్నారు.

మద్యం అధిక ధరలకు అమ్మితే చర్యలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సిఐ ఎం.శివకుమారి, శింగరాయకొండ సిహెచ్.హజరత్తయ్య హెచ్చరించారు. బుధవారం శింగరాయకొండ ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో మద్యం దుకాణాల యజమానులతో సమావేశమయ్యారు. శింగరాయకొండ, పొన్నలూరు, జరుగుమల్లి, కొండపి మండలాలకు చెందిన షాపు యజమానులు హాజరయ్యారు.

అభివృద్ధి పనులకు ఆమోదం

ప్రజాశక్తి-చీమకుర్తి

మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో పలు అభివృద్ధి పనులను ఆమోదించారు. ఈ సమావేశానికి మున్సిపల్ ఛైర్మన్ గోపురం రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.2.5 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. పలు అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపుకు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రామకృష్ణ, వైస్‌ఛైర్మన్ మాణిక్యం, కౌన్సిలర్లు గోరంట్ల అంజలి, గొల్లపూడి రమాదేవి, తప్పెట బాబురావు, ఏ.రాంబ్రహ్మం, గంగయ్య, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె యస్థాని, చల్లా అంకులు, భీమన వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-దర్శి

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

సాగర్ కాలువలో మంగళవారం గల్లంతైన తలమంచి అశోక్ (27) అనే యువకుడి మృతదేహం బుధవారం లభ్యమైనట్లు ఎస్ఐ మురళి తెలిపారు. స్నేహితులు వెంకట కృష్ణ, శివకృష్ణతో కలిసి దొనకొండ మండలం గట్టుమీద పల్లెకు చెందిన తలమంచి అశోక్ సాగర్ కాలువ వద్ద మద్యం తాగినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం ఈత కొట్టేందుకు కాలువలో దిగి అశోక్ గల్లంతైనట్లు తెలిపారు. అశోక్ ఆచూకీ కోసం గాలించగా మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాల తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

ప్రజాశక్తి- కురిచేడు

ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ ఘటన కురిచేడు పంచాయతీ పరిధిలోని పేరంబొట్లపాలెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ బి.శివ కథనం ప్రకారం.. పేరంబొట్లపాలెంకు చెందిన వై.కల్పన అనే వివాహిత తన ఇంట్లోనే అనుమానస్పద స్థితి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి భర్త, ముగ్గురు సతానం ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-టంగుటూరు

వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన టంగుటూరు మండలంలోని వల్లూరు ఫ్లైఓవరు బ్రిడ్జి వద్ద జాతీయ రహదా రి-16పై జరిగింది. షుమారు 30 సంవత్సరాలు వయస్సు ఉన్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడం వల్ల బలమైన గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని ఆచూకీ తెలిసిన వారు టంగుటూరు ఎస్ఐ నాగమల్లీశ్వర రావుకి సమాచారం తెలిపాలన్నారు. టంగుటూరు ఎస్ఐ 91211021355, శింగరాయకొండ సిఐ 9121102135 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S.No.184/2023

దారా దేవుని దయ @ దేవు దయ ..... వాది

V/s

గద్దల కోటసు @ చిన్న కోటసు ...... ప్రతివాది

ప్రకటన.

To ...ప్రతివాది
గద్దల కోటసు @ చిన్న కోటేసు
S/o పెంటయ్య R/o డోరు నెంబరు. 4-36,
ఏల్వూరు (గ్రామం), సంతమాగులూరు (మండలం,)
బాపట్ల (జిల్లా).

వాది పై దావా లో మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినప్పటికి మీరు దురుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు ఈ ప్రకటన ద్వారా కోర్టువారు నోటీసులు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ దావాను తేది. 25- 11-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగాగాని వకీలు ద్వారాగాని హాజరై పై దావాలో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని యెడల పై దావాను మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియజేయడమయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి
మారం శ్రీనివాసరావు
తాడికొండ ప్రసాద్ బాబు.
వాది తరుపు న్యాయవాదులు,
అద్దంకి

మంత్రి గొట్టిపాటి దీపావళి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - అద్దంకి

మంత్రి గొట్టిపాటి రవికుమార్

మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ దీపావళి అని, ప్రజలందరికీ సంపద, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. అజ్ఞానం, అవినీతి, అరాచకం, అహంకారం అనే చీకట్లను చీల్చే వెలుగుల పండుగ దీపావళి పేర్కొన్నారు. సమాజంలో చెడు ఏ రూపంలో ఉన్న దానిపై విజయం సాధించడమే అసలైన దీపాల పండుగని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సూపర్ 6 హామీలు అమలులో భాగంగా ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూసేందుకు రేపటి నుండి ఉచిత సిలిండర్ల పథకం దీపం 2.0 పథకంతో దీపావళి పండుగను మరింత కాంతివంతం చేయనుందని పేర్కొన్నారు. ప్రజలు సురక్షితంగా, సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

అథ్లెటిక్స్‌లో రాష్ట్ర సాయికి ఎంపికైన ఉమా హర్షిత, దీపక్

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - చెరుకుపల్లి

స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బాలుర, బాలికల విభాగాల్లో అండర్ 14 లాంగ్ జంప్, హై జంప్ విభాగాల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం కాటూరి లక్ష్మీనారాయణ తెలిపారు. గుంటూరు జిల్లా సిరిపురంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో తమ విద్యార్థిని తమ్ము ఉమా హర్షిత హై జంప్ విభాగంలో ప్రథమ స్థానం, లాంగ్ జంప్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. బాలుర విభాగంలో పాఠశాల విద్యార్థి అందే దీపక్ లాంగ్ జంప్ విభాగంలో తృతీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరిరువురు ఏలూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఎంఈఓలు పి లాజర్, టి నవీన్ కుమార్, పిడి కాటూరి శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకొని ముసుగులు ధరించి వేధింపులకు గురి చేస్తున్న గుర్తు తెలియని దుండగులపై పోలీసులు చర్యలు తీసుకోవాలని సిపిఎం కార్యదర్శి బత్తుల హనుమంతరావు డిమాండ్ చేశారు. వలపర్ల సిపిఎం కార్యదర్శి షేక్ గఫూర్‌తో కలిసి మీడియాతో బుధవారం మాట్లాడారు. మార్టూరు సమీపంలోని వలపర్ల గ్రామ గరటయ్య కాలనీలో మహిళల పట్ల కొంతమంది దుండగులు ముసుగులు ధరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. గ్రామంలో రాత్రి వేళ పోలీసు గస్తీ ఏర్పాటు చేయాలని కోరారు. వస్త్ర రంగంలో ప్రసిద్ధి గాంచిన గ్రామంలో ఒంటరి మహిళల ఇళ్ల వద్ద రాత్రి వేళ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్న గుర్తు తెలియని దుండగులను గుర్తించి పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పెన్షన్ పంపిణీకి ఏర్పాట్లు

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని వివిధ గ్రామాల్లో పెన్షన్‌దారులకు పెన్షన్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎంపిడిఓ ఎం రాజేష్‌బాబు తెలిపారు. నవంబర్ నెల పెన్షన్‌కు రూ.4.51కోట్ల నగదు బుధవారం బ్యాంకు నుండి తీసుకొచ్చినట్లు తెలిపారు. మండలంలోని 10,778 మంది లబ్ధిదారులకు ఇంటి వద్దనే పెన్షన్ అందచేసేందుకు 414 మంది సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

విద్యుత్ ఛార్జీల భారం మోపొద్దు..

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

ప్రజాశక్తి - పంగులూరు

ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై మోపనున్న విద్యుత్ చార్జీల భారాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య డిమాండ్ చేశారు. ఈపాటికే భారాలతో ఇబ్బంది పడుతున్న ప్రజానీకానికి విద్యుత్ చార్జీలు మరింత భారం కానుందని అన్నారు. సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని, ప్రజలపై అదనపు భారాలు మోపమని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరవాత ప్రజలపై ట్రూ ఆఫ్ పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచటం అన్యాయం అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రజలపై ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో రూ.6,072 కోట్ల అదనపు భారం మోపబోతున్నారని అన్నారు. ఇది ప్రజలకు మరింత భారం కానుందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ చార్జీలను 8 సార్లు పెంచిందని అన్నారు. ఈ ప్రభుత్వం కూడా అదే విధానాలు పాటిస్తుందని చెప్పారు. ఈపాటికే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇప్పుడు విద్యుత్ చార్జీలు పెరగటం వలన సామాన్యులు బ్రతకలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. నూతన మద్యం పాలసీని తీసుకొచ్చి పాఠశాల, దేవాలయాలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మద్యం షాపులు పెడుతున్నారని అన్నారు.

సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

అలాంటి చోట్ల ప్రజలు ఆందోళనలు చేస్తున్నారని చెప్పారు. అలాంటి షాపులను ప్రభుత్వం తక్షణమే వేరే చోటకు తరలించాలని కోరారు. ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చిన ప్రభుత్వం వినియోగదా రులకు ఉచితంగా ఇసుక అందించలేకపోతుందని ఆరోపించారు. ఉచితంగా ఇసుక ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న ఆచరణలో సాధ్యం కావడం లేదని అన్నారు. గత ప్రభుత్వంలో పలికిన ధర కంటే ఇంకా ఎక్కువ ధర పలుకుతుందని అన్నారు. తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని ఇసుక ఉచితంగా అందే విధంగా చూడాలని కోరారు. పూసపాటి సుబ్బరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాయిని వినోద్ బాబు, బాబురావు, మండల కార్యదర్శి తలపనేని రామారావు, పాలపర్తి ఏలియ, రాయిని కృష్ణ కుమారి, గుడిపాటి మల్లారెడ్డి పాల్గొన్నారు.

విఆర్ఎల సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - పంగులూరు

విఆర్ఎల సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా కవల వీరయ్య, సెక్రెటరీగా వి భాగ్య లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడుగా వలేరు ఇసాక్, ఉపాధ్యక్షుడిగా ఎండ్లూరి ప్రవీణ్, కోశాధికారిగా కె కోటేశ్వరరావును

అధ్యక్షుడు కవల వీరయ్య

సెక్రటరీ బి భాగ్యలక్ష్మి

ఎన్నుకున్నారు. వీరితోపాటు కమిటీ సభ్యులుగా కె సుబ్బారావు, విప్పర్ల పున్నయ్య, పి మస్తాన్, పి పిచ్చమ్మ, వి వీరాంజనేయులు, ఎం వీరాస్వామి, నూతలపాటి అంజయ్య, కె బాలకోటయ్య, గోళ్లమూడి నాగయ్య, సంధిపోగు సోమమ్మ, పి నాగేశ్వరావు, పాలపర్తి రమణయ్య, అమర్తలూరు తిరుపతయ్య, పి దాసు, కె దైవదినం ఎన్నికయ్యారు.

ఉద్యోగ కల్పనే లక్ష్యంగా విద్యాబోధన

శ్రీ గౌతమి డిగ్రీ కాలేజీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు (ఎంవి)

మాట్లాడుతున్న కళాశాల డైరెక్టర్ ఎం వెంకటేశ్వర్లు (ఎంవి)

ప్రజాశక్తి - చీరాల

ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా విద్యాబోధన చేస్తున్నట్లు స్థానిక శ్రీ గౌతమి డిగ్రీ కాలేజీ డైరెక్టర్ ఎం వెంకటేశ్వర్లు (ఎంవి) పేర్కొన్నారు. కళాశాల ఫెషర్స్ డే వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు డిగ్రీతో పాటు ఉద్యోగకల్పన తమ లక్ష్యమని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వర ప్రసాద్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత విద్యా విధానంలో డిగ్రీ చదువులు ఇంజనీరింగ్‌తో సమానమని తెలిపారు. డిగ్రీ తరవాత అనేక కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ అచ్యుత్ కుమార్ మాట్లాడుతూ కళాశాలలో మొదటి సెమిస్టర్ నుంచి డిగ్రీ సిలబస్‌తో పాటు అన్ని పోటీ పరీక్షలకు అవసరమైన ఇంటిగ్రేటెడ్ సిలబస్ బోధించటం తమ ప్రత్యేకతని తెలిపారు. కళాశాల అకడమిక్ ఇన్చార్జ్ వడ్లమూడి శ్రీనివాస రావు నూతన విద్యార్థులకు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఇలాంటి వేడుకలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు ఆట, పాటలతో ఆద్యంతం ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు.

ఫ్రెషర్స్ డే వేడుకల్లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఉపాధి పనుల గుర్తింపుపై అవగాహన

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని ఆవులవారిపాలెం పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పనులు ఏ విధంగా కల్పించుకోవాలి, పనులు ఏ విధంగా గుర్తించాలి, గుర్తించిన పనులకు ఆమోదం కల్పించుట, సగటు వేతనం గురించి

ఉపాధి హామీ పథకంపై వివరిస్తున్న లక్ష్మి

అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ జె లక్ష్మి వివరించారు. నవంబర్ నెల నుండి పనులు కల్పించుటకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ కిషన్, సెక్రెటరీ గౌతం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొనిగల సుబ్బారావు, గ్రామ పెద్దలు, కూలీలు పాల్గొన్నారు.

సంఘీభావం తెలుపుతున్న సిఐటియు నాయకులు

క్యూబాపై ఆంక్షలు ఎత్తివేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

క్యూబాపై అమెరికా ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద క్యూబా సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదంతో క్యూబాపై ఆంక్షలు విధిస్తూ క్యూబాను ఆర్థిక సంక్షోభానికి గురిచేస్తోందని అన్నారు. అమెరికాకు 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న క్యూబా ప్రపంచంలో ఏ దేశంలోనైనా ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు తమ వైద్యుల ద్వారా సేవా కార్యక్రమాలు అందిస్తుందని తెలిపారు. నేడు అమెరికా ప్రపంచంలో ఏ దేశం నుండైనా నిత్యావసర సరుకులు ఎగుమతి చేయకుండా ఆంక్షలు విధిస్తుందని అన్నారు. క్యూబాపై అమెరికా ఆంక్షలు విధించడం దారుణమని అన్నారు. అమెరికా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున క్యూబాకు సంఘీభావం తెలపాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు బి బుచ్చిరాజు, కిషోర్, గోపి, ప్రసాద్, చందు పాల్గొన్నారు.

కార్మికులకు దీపావళి కానుక పంపిణీ చేస్తున్న నాయకులు

కార్మికులకు దీపావళి కానుక పంపిణీ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

చెరుకుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు ఒరుగంటి భావనా ఋషి, ఆయన కుమారులు పూర్ణలక్ష్మీ దుర్గ శ్రీనివాసరావు పంచాయతీ కార్మికులు, సిబ్బందికి దీపావళి కానుక బుధవారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎంఆర్‌కె మూర్తి, తెలుగుదేశం మండల అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, కందుల వెంకటేశ్వరరావు, నాగుల పున్నారావు, దివి శ్రీనివాసరావు, విస్సాంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌లను పరిశీలించిన రేపల్లె ఆర్డీఓ రామలక్ష్మి

ఇసుక రీచ్‌లలో ఆర్‌డిఓ పరిశీలన

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని గాజులంక జువ్వలపాలెం ఇసుక రీచ్‌లను రేపల్లె ఆర్‌డిఒ ఎన్ రామలక్ష్మి బుధవారం పరిశీలించారు. వాహనాల రిజిస్ట్రేషన్, ఉచిత ఇసుక కొరకు రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రజలకు వివరించారు. ఉచిత ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు ఈపూరుకట్ట, దోనేపూడి కట్ట, చిలుమూరు లంక, క్రాప, అనంతవరం, కొల్లూరు లాక్ సెంటర్, అరవింద వారధి వద్ద, చెక్ పోస్టుల ఏర్పాట్ల గురించి పరిశీలించారు. గ్రామ, మండల స్థాయి అధికారులు ప్రభుత్వం నిబంధనలు పాటిస్తూ ఇసుక అక్రమ రవాణా కాకుండా చూడాలని తెలిపారు. అనుమతులు లేకుండా ఇతర రాష్ట్రాలకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో తహశీల్దారు వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఏడుకొండలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలి

ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని చెప్పారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. దీపావళి సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని ఆకాంక్షించారు. బాణసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండగ ఆనందాల మధ్య జరుపుకోవాలని కోరారు.

ప్రీతిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నీట్ ఎంట్రన్స్ పరీక్షలో ప్రీతికి 994వ ర్యాంకు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

శివాని పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థిని, ఒంగోలు మంగమూరు రోడ్డు, విలేకరుల కాలనీకి చెందిన బోడాల ప్రీతి మెడికల్ నీట్ పీజీ ఎంట్రన్స్ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో 994 ర్యాంకు 99.55 పర్సంటేల్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, నాడు బోధించిన ఉపాధ్యాయులు ప్రీతిని అభినందించి.. సత్కరించారు ఈ కార్యక్రమం బుధవారం ఎన్జీవో కాలనీలోని శివాని ఇంటర్నేషనల్ స్కూల్ సమావేశ మందిరంలో జరిగింది. కరస్పాండెంట్ ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రీతి భవిష్యత్తులో కూడా మంచి డాక్టర్‌గా ఎదిగి సేవలందించాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహిత్, ఉపాధ్యాయులు ప్రసన్నకుమారి, బద్రీనాథ్, మంజులత, సరోజిని, చైతన్య, గురు ప్రసాద్, ప్రవీణ్, ఉమా, రేణుక పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జీవిత చరిత్రపై ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని కష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు నిర్వహించిన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బుధవారం బహుమతులను అందజేశారు. కార్యక్రమానికి కష్ణవేణి టాలెంట్ స్కూల్ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఎం కష్ణ నాయక్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎంఈవోలు ఆంజనేయులు, మల్లు నాయక్ పాల్గొని బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్, ముస్లిం మత పెద్దలు మౌలానా జుబేర్, షేక్ సత్తార్, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఇలియాజ్ పాల్గొన్నారు.

బెల్టు షాపులో పోలీసుల తనిఖీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని మెయిన్ రోడ్డు పక్కన కూల్ డ్రింక్స్ షాప్‌లో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని సమాచారం రావడంతో ఎస్సై మహేష్ తన సిబ్బందితో వెళ్లి బుధవారం షాపును తనిఖీ చేశారు. షాపులో 11 మద్యం బాటిళ్లు ఉన్నట్లు గుర్తించారు. మద్యం బాటిళ్లతో పాటు షాపు నిర్వాహురాలిని అదుపులోకి తీసుకున్నారు.

బోడేనాయక్ తండాలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని చింతల, బోడేనాయక్ తండా గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి జవహర్‌లాల్ నాయక్ మాట్లాడుతూ మిరప, ప్రత్తి పంటల సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది పరిపూర్ణ, రాజయ్య, హనుమంతు, కాశయ్య, హనీమిబాయి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సయ్యద్ హనీఫ్

భవిష్యత్తు ఎర్రజెండాదే..

సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

ప్రజాశక్తి-చీమకుర్తి

పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభంలో ఉందని, భవిష్యత్తు ఎర్రజెండాదేనని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి.హనీఫ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పంగులూరి కష్ణయ్య భవనంలో జరిగిన సిపిఎం ఏడో మండల మహాసభలో ఆయన మాట్లాడారు. సభకు అధ్యక్ష వర్గంగా పొత్తూరి సురేష్, కుమ్మిత శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా సిపిఎం జెండాని సీనియర్ సభ్యులు నల్లూరి కష్ణయ్య ఆవిష్కరించారు. మండల కార్యదర్శి పూసపాటి వెంకట్రావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో హనీఫ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతోందని, ప్రజలలో తిరుగుబాటు పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో అనేక దేశాలు కమ్యూనిస్టు దేశాలుగా మారుతున్నాయన్నారు. కేంద్రంలో బిజెపికి పూర్తిస్థాయిలో మెజార్టీ రాలేదని, 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పిన దానిని ప్రజలు తిరస్కరించారన్నారు. 303 సీట్లకు గానూ 250 సీట్లకి పరిమితం చేసి.. ఇతరుల మీద ఆధారపడి ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాన్ని అమలు చేస్తుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేదని, విభజన హామీలు అమలు చేయలేదని తెలిపారు. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఉచిత ఇసుక అందుబాటులో లేక బిల్డింగ్ నిర్మాణాలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని పేర్కొన్నారు. విద్యుత్ సర్దుబాటు పేరుతో ట్రూ ఆప్ చార్జీలు వేసి ప్రజల పైన భారాలు మోపుతున్నారని విమర్శించారు. నూతన మద్యం పాలసీ వల్ల విచ్చలవిడిగా బెల్టు షాపులు ఏర్పడి ప్రజలకు తీవ్ర నష్టం కలగజేస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.కె మాబు, కంకణాల ఆంజనేయులు, జిల్లా నాయకులు కాలం సుబ్బారావు, పమిడి వెంకటరావు మాట్లాడారు.

తీర్మానాలివీ..

మండల మహాసభ సందర్భంగా చీమకుర్తిలో మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, యువతకు మైనింగ్, పారిశ్రామిక వత్తి శిక్షణ ఇవ్వాలని, మండల సమగ్ర అభివద్ధికి కషి చేయాలని, మండలంలో మౌలిక వసతుల కల్పనకు డిఎంఎఫ్, ఏపీఎండిసి నిధులను కేటాయించాలని మహాసభ తీర్మానాల ద్వారా డిమాండ్ చేసింది. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పల్లాపల్లి ఆంజనేయులు, టి రామారావు, బెజవాడ శ్రీనివాసరావు, క్రిష్టిపాటి చిన్నపరెడ్డి, కొల్లూరు వెంకటేశ్వర్లు, ఓబులేసు, శీలం ఆదినారాయణ, కుమ్మిత శ్రీనివాసులురెడ్డి, పి సురేష్, నల్లూరి కష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

3న దాచూరి రామిరెడ్డి మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగులకు దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించే రెగ్యులర్ మెడికల్ క్యాంపు నవంబర్ 3న నిర్వహిస్తున్నట్లు క్యాంపు కన్వీనర్ మాదాల వెంకటరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 5 గంటల నుండి 12 వరకు సంతపేటలోని టీటీడీ కళ్యాణమండపం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ గోపాళం శివన్నారాయణ, డాక్టర్ బి హరిబాబు, డాక్టర్ యల్. జాన్‌రిచర్డ్స్, డాక్టర్ చాపల వంశీకష్ణ, డాక్టర్ సానాల ధీరజ్ బాబు, డాక్టర్ యస్.సందీప్ ప్రకాష్, డాక్టర్ జి చైతన్య, డాక్టర్ యం శరత్, డాక్టర్ కొల్లా భారతి, డాక్టర్ యం రవితేజ తదితర వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. పాత, కొత్త పేషెంట్లు ఒకరోజు ముందు బి.పి. షుగర్ పరీక్షలు చేయించుకొని రిపోర్టులతో క్యాంపునకు రావాలని కోరారు. రెండు నెలలకు సరిపడా మందులు రూ.200కే ఇస్తున్నట్లు తెలిపారు. తక్కువ ధరకు ఇన్సులిన్ ఇవ్వబడునని తెలియజేశారు. క్యాంపు జరిగే స్థలం గతంలో నెల్లూరు బస్టాండ్‌లోని డిఆర్ఆర్ఎం మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్ లో ఉండేదని, ప్రస్తుతం నెల్లూరు బస్టాండ్ లోని డిఆర్ఆర్ ఎం స్కూల్ ప్రక్కనే ఉన్న సంతపేట టిటిడి కళ్యాణ మండపానికి మార్చటం జరిగిందని వివరించారు. మార్పును పేషెంట్లు గమనించాలని కోరారు. 9490300076, 9490324140, 8985144140 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

యువత ఉపాధికి స్కిల్ సెన్సెస్ కీలకం

జడ్పీ సిఇఒ బి.చిరంజీవి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

యువత ప్రగతి, ఉపాధి అవకాశాల కోసం నైపుణ్య గణన సర్వే(స్కిల్ సెన్సెస్ సర్వే) ఎంతో కీలకమైందని జిల్లా పరిషత్ సిఇఒ బి.చిరంజీవి పేర్కొన్నారు. స్థానిక మీకోసం సమావేశ మందిరంలో బుధవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న నైపుణ్య గణన సర్వే (స్కిల్ సెన్సస్ సర్వే) యాప్, వెబ్‌సైట్ కు సంబంధించి సర్వే ఏవిధంగా నిర్వహించాలో తెలియజేసే శిక్షణ కార్యక్రమం బుధవారం జరిగింది. .ఈ శిక్షణ తరగతులకు జిల్లాలోని ప్రతి మండలం నుంచి ఇద్దరూ జివిఎస్‌డబ్ల్యుఎస్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన అధికారులు మాస్టర్ ట్రైనర్లుగా ఆయా మండలాల్లో ఉన్న సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీ సిఇఒ యువతీ యువకులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. యువత ప్రగతి, ఉపాధి అవకాశాల కోసం ఈ స్కిల్ సెన్సస్ కీలకమైందన్నారు. జిల్లా పంచాయతీ అధికారి జి.వెంకట నాయుడు మాట్లాడుతూ, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల యువత మంచి అవకాశాలను పొందవచ్చన్నారు. డిఎల్‌డిఒ ఉషారాణి మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, నైపుణ్యాల కలయికతో గ్రామీణ యువతకు సుస్థిర ఉపాధి సృష్టించవచ్చన్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు రవి కుమార్ మాట్లాడుతూ ఈ సెన్సస్ ద్వారా యువతకు అందుబాటులో ఉన్న నైపుణ్యాలను గుర్తించేందుకు సహకరిస్తాయన్నారు. స్కిల్స్ సెన్సెస్ యాప్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి టి.భరద్వాజ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జె రవితేజ యాదవ్, మాస్టర్ ట్రైన్ కె.అరుణ్ శంకర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, ఎంప్లాయిమెంట్ ఆఫీస్, నేషనల్ అకాడమీ ఆఫ్ కంస్ట్రక్షన్ సిబ్బంది, సీడాప్ సిబ్బంది, జిల్లావ్యాప్తంగా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్పీ సిఇఒ బి.చిరంజీవి

ఫసల్ బీమా ప్రీమియం డిసెంబర్ 15లోగా చెల్లించాలి

మండల వ్యవసాయాధికారి నిర్మలాదేవి

ప్రజాశక్తి-పుల్లలచెరువు

ఫసల్ భీమా యోజన పథకం కోసం రైతులు డిసెంబర్ 15వ తేదీలోగా ప్రీమియం చెల్లించాలని మండల వ్యవసాయాధికారి నిర్మలాదేవి అన్నారు. మండలంలోని వెంకటరెడ్డిపల్లె, సుద్దకురవ తండాలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిని నిర్మలాదేవి మాట్లాడుతూ వరి పంటల ప్రీమియం చెల్లించుటకు డిసెంబర్ 31 వరకు గడువు ఉందని తెలిపారు. మినుము పంటకు ఎకరాకు రూ. 103, మొక్కజొన్న పంటకు ఎకరాకు రూ.105, వరి పంటకు రూ. 215, మిర్చి పంటకు ఎకరాకు రూ.525 ప్రీమియం చెల్లించాలని పేర్కొన్నారు. ఎంఐఎవో రామయ్య పంటలలో ఫెర్టిగేషన్ గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డిటి నాయక్, విహెచ్ఎ హనుమాన్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

ఆధార్‌పై గిరిజనులకు అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని చింతల గ్రామం నందు ల్యాంప్ ఆర్గనైజేషన్ మరియు నివేదిత రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి ఆధ్వర్యంలో బుధవారం ఆధార్‌పై గిరిజనులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా నివేదిత రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి డైరెక్టర్ బి.కళావతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు కలిగి ఉండాలన్నారు. ల్యాంప్ ఆర్గనైజేషన్ సంస్థ డైరెక్టర్ కె సలోమాన్‌పాల్ వెనుకబడిన తెగలు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అండగా ఉంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నాగార్జున సింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్ అభు బకర్ సిద్దిక్, విఆర్వో వెంకటయ్య, సచివాలయ, ఆర్డీటీ సిబ్బంది పాల్గొన్నారు.

'కృష్ణవేణి'లో ముందస్తు దీపావళి వేడుకలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని కష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు బుధవారం ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు దీపాలను పువ్వులతో అందంగా అలంకరించి వెలిగించారు. అనంతరం విద్యార్థులచే కాకరవత్తులు కాల్చుతూ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్కూల్ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఎం కృష్ణ, స్కూల్ ఇంచార్జి షేక్ అబ్దుల్ రెహమాన్, ఫ్లోర్ ఇంచార్జి అరుణతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పుల్లలచెరువు మండలంలోని సుద్దకురవ తాండా గ్రామంలో బుధవారం సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏపిఎం మందా మరియబాబు మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. కార్యక్రమంలో సిఆర్‌సి హనుమా నాయక్, ఫీల్డ్ కో ఆర్డినేటర్ ధర్మా నాయక్, అంగన్‌వాడి కార్యకర్త పార్వతి బాయి, హనుమంత రావు నాయక్, బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి స్వామిని మర్యాదపూర్వకంగా కలిసి..పుష్పగుచ్ఛం అందజేస్తున్న డిఆర్ఒ ఓబులేషు

- ప్రజాశక్తి, ఒంగోలు

మాట్లాడుతున్న ఎంఇఒ వెంకట్రామయ్య

పాఠశాల్లో ఎంఇఓ తనిఖీలు

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని చెన్నుబొట్ల అగ్రహారం ప్రాథమిక పాఠశాలను ఎంఇఓ పి వెంకట్రామయ్య బుధవారం తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులను వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగి వారితో కొద్దిసేపు విద్యార్థులతో ముచ్చటించారు. బాగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా పాఠశాలకు వచ్చి రికార్డులు పరిశీలించినట్లు తెలిపారు. ఇటీవల నాగులపాలెం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. రికార్డుల నిర్వహణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గనిపిశెట్టి గోవిందరావు, గుమ్మా లక్ష్మణరావు, కృష్ణంశెట్టి శ్రీనివాసరావు, రత్నమంజరి పాల్గొన్నారు.

సమావేశంలో చైర్మన్ ఎస్తేరమ్మ, కమిషనర్ రవీంద్ర

వీధి దీపాల సమస్య పరిష్కరిస్తాం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలో వీధి దీపాలు సమస్య పరిష్కరించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర చెప్పారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 4వ వార్డు కౌన్సిలర్ జి తిరుపతమ్మ మాట్లాడుతూ పట్టణంలో వీధి దీపాలు వెలుగుటలేదని తెలిపారు. తక్షణం వాటిని మరమ్మతులు చేసి వెలిగించాలని కోరారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని అన్నారు. దీనికి పరిష్కారం చూపాలని కోరారు. కమిషనర్ రవీంద్ర మాట్లాడుతూ కొద్ది రోజుల్లోనే కుక్కలను పట్టించి వాటికి ఆపరేషన్లు చేసి సంతాన ఉత్పత్తి లేకుండా వైద్యులను సంప్రదించనున్నట్లు తెలిపారు. వైసిపి, టిడిపి కౌన్సిలర్లు ఇదే విషయంపై కమిషనర్‌కు తెలిపారు. విద్యుత్ దీపాలు వెలిగేకపోవటానికి ఇటీవల కొత్త స్తంభాలు వేయడం వల్ల గతంలో అమర్చిన ఐరన్ క్లాంపులు కొత్త స్తంభాలుకు సరిపోకపోవడంతో సమస్య వచ్చిందని తెలిపారు. కొత్తగా ఐరన్ క్లాంపులు తెప్పించినట్లు తెలిపారు. ప్రధాన వీధుల్లో దీపాల సమస్యను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. అజెండాలో పొందుపరిచిన 21 అంశాలను కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీదేవి, ఎఈ లోకేష్, టౌన్ ప్లానింగ్ అధికారిని, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నీటితీరువ చెల్లిస్తేనే ఓటు హక్కు

ప్రజాశక్తి - సంతమాగులూరు

నీటి తీరువా చెల్లిస్తేనే సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఓటు హక్కు వస్తుందని తహశీల్దారు కె రవిబాబు సూచించారు. మండలంలో రూ.1.86కోట్ల నీటి తీరువా పన్ను రైతుల నుండి సకాలంలో వసూలు చేయాలని విఆర్‌ఒలకు సూచించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో విఆర్‌ఒలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం పది రోజుల నుండి రూ.2లక్షలు రైతుల నుండి పన్ను వసూలు చేశామని అన్నారు. రైతులకు విఆర్‌ఒలు డివిడెంట్ నోటీస్ ఇచ్చిన వెంటనే రైతులు ఆయా గ్రామాల పరిధిలోని సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్ వద్దకు వెళ్లి పన్ను చెల్లించాలని అన్నారు. రానున్న సాగునీటి సంఘాల ఎన్నికల్లో రైతులు ఓటరుగా నమోదు కావాలంటే కచ్చితంగా నీటి తీరువా పన్ను చెల్లించాలని చెప్పారు. రైతు ప్రతి ఏటా ఎకరానికి రూ.2వందలు నీటి తీరువా పన్ను చెల్లించాలని అన్నారు. పన్నుచెల్లించకపోతే 6శాతం వడ్డీ పడుతుందని తెలిపారు.

సమైక్యతా స్ఫూర్తి వల్లభాయ్‌పటేల్

ప్రజాశక్తి - అద్దంకి

సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా విద్యా శాఖ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం బుధవారం నిర్వహించారు. తహశీల్దారు శ్రీచరణ్, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర జండా ఊపి ఎంపిడిఒ కార్యాలయం నుండి ర్యాలి ప్రారంభించారు. పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు విద్యార్థులు అందరిచే సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఎంఇఒలు గంగాధరరావు, సుధాకరరావు జాతీయ సమైక్యత దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, ఫీజికల్ డైరెక్టర్లు సుబ్బారావు, రాజా, కృష్ణారావు, జూనియర్ అసిస్టెంట్ భరత్ పాల్గొన్నారు. కెఆర్‌కె డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి మోహనరావు అధ్యక్షతన సభ నిర్వహించారు. అధ్యాపకులు ఎస్ దాసు పాల్గొన్నారు.

సంతమాగులూరు : ప్రజలంతా భేదాభిప్రాయాలు విడిచిపెట్టి జాతీయ ఐక్యత భావంతో మెలగాలని తహశీల్దారు కె రవిబాబు కోరారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా స్థానిక తహశీల్దారు కార్యాలయం ఆవరణలో పటేల్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతి ఐక్యతపై విద్యార్థులతో కలసి తహశీల్దారు కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంపిపి వై ఎలమంద, ఎంపిడిఒ జ్యోతిర్మయి, ఎంఈఓ వి కోటేశ్వరరావు, డిటి రాఘవరావు పాల్గొన్నారు.

రేపల్లె : సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రీయ ఏక్తా దివాస్ వేడుకలు ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రవి చంద్ర కుమార్ మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఏక్తా దివాస్‌గా జరుపుకోవటం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎన్సిసి కేర్ టేకర్ కాసుల

ప్రతిజ్ఞ చేస్తున్న రేపల్లె ఎబిఆర్ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు

బాలగురవయ్య, క్యాడట్లుచే ఏక్తా దివాస్ స్ఫూర్తిని చాటే విధంగా ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు పటేల్ జీవిత చరిత్రపై వకృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎ కోటేశ్వరరావు, అధ్యాపకులు డాక్టర్ కె భాస్కరరావు, డాక్టర్ ఎం బుజ్జిబాబు పాల్గొన్నారు.

కొల్లూరు : సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రమైన కొల్లూరులో జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐటిఐ కాలేజీ సెంటర్లో మానవహారంగా నిల్చుని జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నరసింహారావు, ఈఒ పిఆర్డి సునీత, పంచాయతీ కార్యదర్శి బి మల్లికార్జున్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంగులూరు : సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కె స్వరూప రాణి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ మంచి నాయకత్వ పటిమం ఉన్న నాయకుడని అన్నారు. అనంతరం మానవ హారంగా నిల్చుని ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో హెచ్ఎం కొప్పోలు రమాదేవి, ఈఒఆర్డి సుమంత్, ఎంఈఓలు కె నాగభూషణం, జి వీరాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి బి రాంబాబు పాల్గొన్నారు.

శనగలో విత్తనశుద్ధి చేసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ

ప్రజాశక్తి - అద్దంకి

రైతులు శనగ పంటలో విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని కొటికలపూడి, కుంకుపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనగలో ట్రైకో డెర్మా విరిడీతో విత్తన శుద్ధి చేసుకోవాలని చెప్పారు. కెజి విత్తనానికి 3గ్రాములు మందు కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు. రాయితీపై శనగ విత్తనాలు అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ కోటేశ్వరరావు, విఎఎ లక్ష్మి, తులసి పాల్గొన్నారు.

ఇంకొల్లు : మండలంలోని ఇడుపులపాడు, ఇంకొల్లు గ్రామాల్లో ఎఒ పి వేణుగోపాల్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. బాపట్ల డిఆర్‌సి ఎడిఎ కె రత్నకుమారి మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన క్రింద క్రాప్ ఇన్సూరెన్స్ అమలు చేస్తున్నారని తెలిపారు. ఏడు పంటలకు భీమా వర్తిస్తుందని చెప్పారు. వరికి రూ.126, శనగకు రూ.84, మినుము, వేరుశనగకు రూ.60, పెసలకు రూ.30, మొక్కజొన్నకు రూ.105, జొన్నకు రూ.38 చొప్పున ఎకరాకు చెల్లించాలని సూచించారు. ఎడిఎ మోహనరావు మాట్లాడుతూ శనగ పంటలోని రకాలు, తెగుళ్ల గురించి వివరించారు. ఉద్యాన అధికారి రవి ప్రకాష్ మిరప యాజమాన్య పద్ధతులు వివరించారు.

పర్చూరు : మండలంలోని చెన్నుబోట్లవారిపాలెం, భూషాయపాలెం గ్రామల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని ఎఒ ఎన్ మేరమ్మ సూచించారు. కార్యక్రమంలో విఎఎ ఎలిశెట్టి శ్రీకాంత్, టి గిరిధర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుజాత, ఇసిఆర్ పి రాధికారాణి పాల్గొన్నారు.

రేపల్లె : రైతులు సాగు ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించేందుకు కృషి చేయాలని ఎఒ ఆర్ విజయ్ బాబు సూచించారు. మండలంలోని వడ్డీవారి పాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు వడ్డీ లక్ష్మోజి, విఎఎలు సిహెచ్ సుమ, సుప్రజ పాల్గొన్నారు.

కారంచేడు : రబీ సీజన్లో రైతులకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం ప్రారంభమవుతుందని ఎఒ కె సుధీర్ బాబు చెప్పారు. మండలంలోని జరుబుల వారిపాలెం, నాయుడువారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. బ్యాంక్ ద్వారా ఋణం పొందే రైతులకు బ్యాంక్ వారే ప్రీమియం చెల్లిస్తారని తెలిపారు. బ్యాంక్ రుణం లేని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ సెంటర్ ద్వారా ప్రీమియం చెల్లించి పంటల భీమా పొందవచ్చని తెలిపారు. పంటల భీమాలో చేరడానికి వరికి చివరి తేదీ డిసెంబర్ 30, మిగిలిన పంటలకు డిసెంబర్ 15వరకు అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సిబ్బంది లక్ష్మణ్, విఎఎ కిషోర్ పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న రేపల్లె ఎఒ ఆర్ విజయబాబు

రైతులతో మాట్లాడుతున్న పర్చూరు ఎఒ ఎన్ మేరమ్మ

సైకిళ్లు బహుకరిస్తున్న తోకల కృష్ణమోహన్

విద్యార్థినులకు సైకిళ్లు బహూకరణ

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినులకు ఐదు సైకిళ్లు బుధవారం అందజేశారు. హైదరాబాద్ రోటరీ క్లబ్ నార్త్‌వెలిగన్ పథకం కింద ఉచితంగా బహూకరించినట్లు తెలిపారు. ఎంఇఒ వెంకట్రామయ్య మాట్లాడుతూ దూరప్రదేశాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థినులకు సైకిళ్ళు సమకూర్చడం అభినందనీయమని అన్నారు. కార్యదర్శి కోమటి ఆంజనేయులు, కోటా శ్రీనివాసరావు, నాగభైరు శ్రీనివాసరావు, పాబోలు ఉదయభాస్కర్, పంబి సదానం దరెడ్డి, పోలిశెట్టి చంద్రం, కారుమూడి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

అద్దంకి : రోటరీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోని ఏడుగురు బాలికలకు బుధవారం సైకిళ్ళు పంపిణీ చేశారు. ఎంఇఒ గంగాధరరావు మాట్లాడుతూ రోటరీ అందించిన సైకిళ్ళు ఉపయోగించుకొని చదువులో ముందుండాలని, క్రమశిక్షణతో మెలగాలని పేర్కొన్నారు. తమ విద్యార్థులకు సైకిళ్ళు ఇచ్చినందుకు హెచ్ఎం కటకం శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీసుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ, డాక్టర్ దేవపాలన, పిఎల్‌వి నరసింహారావు, పసుపులేటి ఆంజనేయులు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, కాకర్ల వెంకటేశ్వర్లు, అంజాద్ భాషా పాల్గొన్నారు.

అన్నమాచార్యుల విగ్రహ నిర్మాణ వార్షికోత్సవం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని టిటిడి దాస సాహిత్య ప్రాజెక్టు, శ్రీ దాస భారతీయ జానపద కళాక్షేత్రం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పద కవితా పితామహుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు, కన్నడ పద కవితా పితామహుడు శ్రీ పురందరదాసు విగ్రహాల 5వ వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. జానపద కళాక్షేత్రం అధ్యక్షుడు చెన్నుపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక సాహితీ కళాభిమానులు, విగ్రహం దాత జాగర్లమూడి వెంకట పద్మావతి నాన్న జాగర్లమూడి కోటేశ్వరరావు కలసి పూల మాల వేశారు. రిటైర్డ్ టీచర్ నీలంరాజు నాగేశ్వరరావు, ప్రముఖ సాహితీ విశ్లేషకులు అన్నమనేని వెంకటరావు మాట్లాడుతూ అన్నమాచార్యులు తన కీర్తనలతో ఆధ్యాత్మకమేకాక జానపదాలకు, శ్రామికులకు రచనలను ఆరాదిస్తారని అన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ మాదాల దానయ్య, పెద్దిశెట్టి వెంకటాద్రి, జాస్తి వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఆర్‌జెడి యు దేవపాలన, అడుసుమల్లి కోటేశ్వరరావు, కొంమారెడ్డి అనంతరెడ్డి, రోటరీ అద్యక్షుడు చప్పిడి వీరయ్య, మలాది శ్రీనివాసరావు, జంధ్రాజుపల్లి ప్రభాకరరావు, బత్తుల బాలు, పసుమర్తి కొటయ్య, ఇంకోల్లు నుండి వచ్చిన టిటిడి బజన మండలి సభ్యులు కరి కాంతమ్మ, చెన్నుపల్లి పవన్, గొల్లపూడి గోపిచంద్ పాల్గొన్నారు.

నోటి కాడి కూడు తీయొద్దు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గత నాలుగేళ్లుగా ప్రభుత్వ పాఠశాలలో ఆయాగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న తమ నోటి కాడ కూడు తీయొద్దంటూ మండలంలోని చింతమోటు గ్రామానికి చెందిన అత్తోట మరియమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు రూ.6వేలు వేతనంతో తన కుటుంబ పోషణ కొనసాగిస్తున్నానని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వ అధికార పార్టీ నాయకులు తమను బలవంతంగా తొలగించేందుకు పూనుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులపై ఒత్తిడి తెచ్చి తనను బలవంతంగా తొలగించేందుకు పూనుకున్నారని వాపోయింది. హెచ్ఎం సురేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు మరియమ్మనే ఆయాగా కొనసాగిస్తూ విద్యా కమిటీ తీర్మానం చేసిందని అన్నారు. అయితే అదే కమిటీ మరోసారి తీర్మానం చేసుకునే వెసులుబాటు ఉందని చెప్పారు.

హెచ్‌ఎంలను ఇబ్బందిపెట్టొద్దు

ప్రజాశక్తి - బాపట్ల

స్వయంచాలక పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ ఆపార్ నమోదులో హెచ్‌ఎంలను ఇబ్బందులకు గురి చేయొద్దని డిఇఒ ఎస్ పురుషోత్తంకు ఎస్‌టియు ఉపాధ్యాయులు వినతి పత్రం అందజేశారు. నూతన డిఈఓను కలిసి ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టియు జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ వివరించారు. అపార్ నమోదులో అనేక సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో హెచ్‌ఎంలను ఇబ్బందులకు గురి చేయొద్దని కోరారు. జిల్లాను విద్యాపరంగా అగ్రస్థానంలో నిలిపేందుకు ఎస్టియు తమ వంతు పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఎస్టియుకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని డిఇఒ సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుడివాడ అమర్నాథ్, యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, ఎన్‌బి సుభాని, పివి నాగరాజు, గవిని శ్రీనివాస్, ఉదయ్ శంకర్, పీలా శివాంజనేయులు, గుడారు వెంకయ్య, టి శివయ్య, బి లక్ష్మీనారాయణ, కె చంద్రయ్య, సిహెచ్ శ్రీనివాసరావు, ఎవి నారాయణమూర్తి పాల్గొన్నారు.

అంగనవాడీ కేంద్రంలో దీపావళి

ప్రజాశక్తి - రేపల్లె

ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో దీపావళి పండుగ వేడుకలు, జాతీయ సమైఖ్య దినోత్సవం బుధవారం నిర్వహించినట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఎం సుచిత్ర తెలిపారు. పట్టణంలోని ఆలీనగర్ అంగన్‌వాడి కేంద్రం నందు పిల్లలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ సమైఖ్యత గురించి వివరించారు. దీపావళి పండుగ ప్రాముఖ్యతను చిన్నారులకు వివరించారు. స్వీట్స్ పంచిపెట్టారు. పలపట్ల, రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్లు జ్యోతి, అరుణ, వాణిశ్రీ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

భార్య కనిపించడం లేదని భర్త ఫిర్యాదు

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని కొత్తరెడ్డిపాలెంకు చెందిన నక్క శ్రీనివాసరావు భార్య త్రివేణి పుట్టింటికి వెళ్తున్నానని చెప్పి బయలు దేరిన పుట్టింటికి వెళ్లకుండా కనిపించకుండా పోయినట్లు, ఆమె ఆచూకీ కోసం ఎంతవెతినా జాడ తెలియక పోవడంతో భర్త శ్రీనివాసరావు పోలీసు స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేశారు. నక్కా శ్రీనివాసరావుకు 20ఏళ్ల క్రిందట తాళ్లూరు గ్రామానికి చెందిన త్రివేణితో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య డ్వాక్రా పనులు నిమిత్తం ఇంటిలోని రూ.20వేల నగదు తీసుకొని ఈనెల 22న కొత్తరెడ్డిపాలెం నుండి తాళ్లూరు గ్రామానికి బయలు దేరినదని తెలిపారు. అయితే అద్దంకిలో భర్తతో చరవాణిలో మాట్లాడింది. అద్దంకి బస్టాండులో తాళ్లూరుకు బస్సులో బయలు దేరుతున్నట్లు చెప్పిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. మాధ్యాన్నం 2.30 గంటల సమయంలో భర్త శ్రీనివాసరావు భార్యకు ఫోన్ చేయగా తాను తాళ్లూరు బ్యాంకులో ఉన్నానని, పదే పదే ఫోన్ చేయవద్దని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసిందని, భార్య కోసం బంధువులను అడిగినా ఆచూకీ దొరకక పోవడంతో చేసేదేమి లేక భర్త శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలోని హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బాణాసంచా విక్రయ దుకాణాలు అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపక అధికారి వై వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక హైస్కూల్ ప్రాంగణంలో 34షాపుల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి షాపు వద్ద గ్యాస్ టియర్ విధిగా ఉంచుకోవాలని అన్నారు. ప్రాంగణంలో పొగ త్రాగడం పూర్తిగా నిషేధించాలని అన్నారు. వ్యాపారాల ఒత్తిడిలో పడి అగ్నిప్రమాదాల పట్ల అశ్రద్ధ వహించొద్దని అన్నారు. బాల కార్మికులను బాణాసంచా దుకాణ పనుల్లో పెట్టుకోవద్దని కార్మిక శాఖ సిబ్బంది ప్రచారం చేశారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు అగ్రిమాపక, పోలీసు పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. బాణాసంచా కొనుగోలుకు వచ్చే ప్రజలు జాగ్రత్తలు తీసుకుని ప్రమాదాల నివారణ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆనందోత్సాహాలతో దీపావళి పండుగ జరుపుకోవాలని కోరారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఆనందబాబు

ప్రజాశక్తి - వేమూరు

అమర్తలూరు మండలం మోపర్రు గ్రామానికి చెందిన సబ్బినేని కల్పన అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. చికిత్స కోసం అయిన ఖర్చును శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయానికి పంపించారు. సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.23,400 చెక్కును కల్పన కుటుంబ సభ్యులకు ఆనందబాబు చేతుల మీదగా బుధవారం అందచేశారు. పెదపూడి గ్రామానికి చెందిన పెదపూడి కల్పన అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.30,786 చెక్కు అందజేశారు. వేమూరు మండలం పెరవలి గ్రామానికి చెందిన విష్ణు మొలకల లక్ష్మి వైద్య చికిత్సల నిమిత్తం రూ.1,03,658 చెక్కు ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.

రేపల్లె : పేదల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. అనారోగ్యానికి గురై చికిత్స పొందిన పట్టణంలోని 25వ వార్డుకు చెందిన హనుమాన్ ప్రసాద్ సింగ్‌కు రూ.146,075 విలువైన చెక్కను స్థానిక టిడిపి కార్యాలయంలో అందజేశారు. ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులతో బాధపడుతున్న పేదలకు సిఎం సహాయ నిది ద్వార వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కుటుంభంలో ఒకరు అనారోగ్యంపాలైతే కుటుంభం మొత్తం కలత చెందుతుందని చెప్పారు. ఎన్నికల సందర్భంగా ప్రతి కుటుంబానికి పెద్దకొడుకుగా ఉంటానని ఇచ్చిన హామీని మంత్రి సత్యప్రసాద్ నిలబెట్టుకొంటూ అనారోగ్యానికి గురైన బాధితు లకు సిఎం సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నట్లు తెలిపారు.

చెక్కులు అందజేస్తున్న మంత్రి సోదరుడు శివప్రసాద్

ఎలక్ట్రీషియన్ కుటుంబాన్ని ఆదుకోవాలి

సిఐటియు ఆధ్వర్యంలో సచివాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి - వేటపాలెం

కరెంటు ప్రమాదంలో చనిపోయిన ఎలక్ట్రీషియన్ దానియేలు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ చల్లారెడ్డిపాలెం సచివాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎం వసంతరావు మాట్లాడుతూ చల్లారెడ్డిపాలెం పంచాయతీలో పనిచేస్తున్న సారి కొక్కు దానియేలు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి స్తంభం మీద చనిపోవడం బాధాకరమైన విషయం అన్నారు. గత 15ఏళ్లుగా పంచాయితీలో ఎలక్ట్రీషన్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీలో వీధిలైట్లు మారుస్తుండగా అకస్మాత్తుగా విద్యుత్ పాస్ కావడంతో క్షణాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని అనన్నారు. దానియేలుకు భార్యా, పసి బిడ్డలు ఉన్నారని అన్నారు. అతని కుటుంబానికి రూ.20లక్షల నష్టపరిహారం, భార్యకు ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ సచివాలయ సెక్రటరీ వినయ్‌కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎపి పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు బ్రహ్మయ్య, కృపమ్మ, కుమారి పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు కార్యకర్తలు

మృతుని కుటుంబానికి ఎంపిడిఒ పరామర్శ

విద్యుత్ ఘాతంతో మృతి చెందిన దానియేలు కుటుంబ సభ్యులను ఎంపిడిఒ రాజేష్ బాబు బుధవారం పరామర్శించారు. ప్రభుత్వపరంగా కుటుంబాన్ని ఆదుకునేందుకు అన్ని విధాల చర్యలు చేపడతామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. మృతుని వివరాలు ఉన్నతాధికారులకు నివేదించి నష్ట పరిహారం అందే విధంగా కృషి చేస్తానని ఎడిఇ శ్రీనివాసరావు అన్నారు. రూ.5లక్షలు అందవచ్చని తెలిపారు.

ఎమ్మెల్యే స్టిక్కర్‌తో ఉన్న వాహనం సీజ్

ప్రజాశక్తి - రేపల్లె

మంత్రి అనగాని సత్య ప్రసాద్ అనుచరులమటూ వాహనంపై ఎమ్మెల్యే స్టిక్కర్‌తో హల్‌చల్ చేస్తున్న యువకులను అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు సిఐ మల్లికార్జునరావు తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుంటూరుకు చెందిన అభినయ్ అనే వ్యక్తి గత ఏడు నెలల క్రితం విజయవాడ బీసెంట్ రోడ్డులో స్టిక్కర్లు తయారు చేసే సల్మా అనే వ్యక్తి వద్ద ఎంఎల్‌ఎ అనగాని సత్యప్రసాద్ పేరుతో కార్ పాస్ చేయించాడు. అక్రమంగా తయారుచేసిన ఎమ్మెల్యే అనగాని కార్ పాస్ ఎపి 07 డిఎస్ 8322 నంబర్ గల మహేంద్ర ఎక్స్యువి 500 వాహనానికి వేసుకొని తిరుగుతున్నాడని చెప్పారు. ముద్దాయి అభినయ్ తన కారుతో టోల్గేట్ వద్ద ఎమ్మెల్యే పేరుతో అక్రమంగా డబ్బు చెల్లించకుండా తిరుగుతున్నాడని వివరించారు. ఇవి కాకుండా తన సొంత అవసరాలకు ఎమ్మెల్యే పేరును ఉపయోగించుకొని విజయవాడ, గుంటూరు, రేపల్లె ప్రాంతాల్లో యదేచ్ఛగా తిరుగుతున్నాడని చెప్పారు. అయితే ఈనెల 28న అభినయ్ అనే వ్యక్తి తన స్నేహితులైన చందు, సాంబశివరావును వెంటబెట్టుకొని రేపల్లెకు వచ్చాడు. రేపల్లెలో తిరుగుతున్న కారును గమనించిన మంత్రి కార్యాలయ వ్యక్తిగత సహాయకుడు యార్లగడ్డ ధర్మ తేజ చూసి సదరు వ్యక్తులను మీరు ఎవరని ప్రశ్నించాడు. అయితే అభినయ్ అతని స్నేహితులు ధర్మతేజ నువ్వు ఎవరంటూ దూషించి కారు తీసుకొని వెళ్ళిపోయారని తెలిపారు. వెంటనే స్పందించిన ధర్మ తేజ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ధర్మ తేజ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన పోలీసులు ముద్దాయిలను పట్టుకొని కారును సీజ్ చేసినట్లు తెలిపారు. ముద్దాయిలపై సిఆర్పి నంబర్ 196/2024 అండర్ సెక్షన్ 336(3), 115(2), 351(2), రెడ్ విత్ 3/5 బీఎన్ఎస్ క్రింద కేసు నమోదు చేసి రిమాండుకు పంపినట్లు తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ అధికారులు, నాయకులకు సంబంధించిన స్టిక్కర్లను వేసుకొని అక్రమంగా సంచరించినట్లైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ మల్లికార్జునరావు

పాముకాటుకు కార్మికుడు మృతి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

పాము కాటుకు హెూటల్ కార్మికుడు మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. చెరుకుపల్లి గ్రామానికి చెందిన కె అంకమ్మరావు అనే వ్యక్తి స్థానికంగా ఉన్న హెూటల్లో పనిచేస్తూ స్థానిక బస్టాండు ఆవరణలో నివాసం ఉంటున్నాడు. మృతుడు మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో బస్టాండ్ ఆవరణలో పడుకొని ఉండగా పాము కుట్టిందని ఎస్‌ఐ అనిల్‌కుమార్ తెలిపారు.. వెంటనే మృతుని కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు మృతుని భార్య లక్ష్మి తమకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న అరుణశాస్త్రి

మట్టి తవ్వకాలపై విచారణ చేయాలి

ప్రజాశక్తి - భటప్రోలు

మండలం కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ శివారు అద్దేపల్లి బాడవ పొలాల్లో అక్రమ తవ్వకాలపై విచారణ జరపాలని వైసిపి యువజన విభాగం కార్యదర్శి పిజి అరుణ్‌శాస్త్రి తహశీల్దారుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. గుప్తనిధుల అన్వేషణ కోసం తవ్వకాలు చేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తుండగా కేవలం మట్టిని త్రవ్వి అమ్ముకోవడానికే తవ్వకాలు జరిపామంటూ కొందరు బుకాయిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. మట్టి తవ్వకాలపై విచారణ జరిపించాలని కోరారు.

సమావేశంలో ఎక్సైజ్ సిఐ శ్రీరామ్‌ప్రసాద్

ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు

ప్రజాశక్తి - నగరం

ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు చేయాలని ఎక్సైజ్ సిఐ శ్రీరామ్ ప్రసాద్ సూచించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో నిజాంపట్నం, నగరం, చెరుకుపల్లి మండలాల పరిధిలోని నూతన మద్యం దుకాణాల యజమానులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం మద్యం బాటిల్‌పై ముద్రించిన గరిష్ట చిల్లర ధరకే అమ్మాలని చెప్పారు. ఉల్లంఘిస్తే మొదటి తప్పిదంగా రూ.5లక్షల జరిమానా విధిస్తామని, 2వ సారి ఉల్లంఘిస్తే షాపు రద్దు చేస్తామని చెప్పారు. దుకాణాల యాజమానులు అందరూ తమ షాపుల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఖచ్చితంగా సమయ పాలన పాటించాలని చెప్పారు. లూజుగా మద్యం విక్రయించ వద్దని చెప్పారు. ఎటువంటి అనధికార మధ్యాన్ని అమ్మరాదని చెప్పారు. మద్యం దుకాణదారులు అనధికార మద్యం దుకాణాలకు మద్యం సరఫరా చేయకుండా చూడాలని చెప్పారు. ఎక్కడైనా అనధికార మద్యం అమ్మకాలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ పరిధిలో ఎక్కడైనా ఎన్డీపీఎల్, గంజాయి, నాటుసారా, అనధికార మద్యం దుకాణాలు, కల్తీ కల్లు ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

చింతల శ్రీను ఆత్మహత్యకు

కారకులను అరెస్టు చేయాలి

కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్రా మాల్యాద్రి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని బల్లికురవ మండలం, చిన్న జమ్మలమడక గ్రామ దళితుడు చింతల శ్రీను ఆత్మహత్యకు కారకులపై కేసులు నమోదు చేసి.. అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓ నల్లప్ప, అండ్రా మాల్యాద్రి డిమాండ్ చేశారు. తన తాతల, తండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన భూమిని స్థానిక టిడిపి నేతలు అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకొని ఇబ్బందులకు గురిచెయ్యడం వల్లే దళితుడు చింతల శ్రీను ఈనెల 21న పురుగులమందు తాగి చికిత్స పొందుతూ ఈ నెల 28న ఒంగోలు రిమ్స్‌లో మరణించడం బాధాకరమన్నారు. చింతల శ్రీను తన సమస్యను సెల్ఫీ వీడియో కూడా తీసుకున్నాడన్నారు. టిడిపి నేతలు వేధింపులకు గురిచేయడమే కాకుండా పోలీసుల ద్వారా ఇబ్బందులకు గురిచేయడంతో తట్టుకోలేని శ్రీను ఆత్మహత్యాయత్నం చేసి మరణించాడన్నారు. చింతల శ్రీను సెల్ఫీ వీడియోలో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు టిడిపి నేతల పేర్లు, ప్రభుత్వ అధికారుల వ్యవహారశైలిని వివరించాడన్నారు. ఈ సెల్ఫీ వీడియోను సుమోటో గా తీసుకుని సమగ్ర విచారణ జరిపి నిందితులపై కేసులు నమోదు చేసి.. అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టిడిపి నేతల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న శ్రీను కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మద్యం మత్తులో

ఇంజనీరింగ్ విద్యార్థుల బాహాబాహీ

ప్రజాశక్తి -మార్టూరు రూరల్

గొడవ పడుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులు

మద్యం మత్తులో ఇంజనీరింగ్ కళాశాలల కు చెందిన విద్యార్థులు ఒకరినొకరు చితకబాదుకున్న సంఘటన మండల పరిధిలోని దరిముడుగు గ్రామ సమీపంలో ఉన్న ఇందిర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ అండ్ సైన్స్ కళాశాల వద్ద బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. దరిముడుగు గ్రామ సమీపంలో ఉన్న మూడు ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించిన విద్యార్థుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. తమ కాలేజీ జూనియర్ విద్యార్థులను ఇన్సల్ట్ చేశారంటూ ఏ-వన్, జార్జి ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు కలిసి ఇందిరా ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులపై దాడి చేశారు. తమ కాలేజీ పైకి దాడి చేయడానికి వస్తారా అంటూ ఏ-వన్, జార్జి ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులను ఇందిరా కాలేజీ విద్యార్థులు చితకబాదారు. కళాశాల బయట పెద్ద ఎత్తున గొడవ జరుగుతుండడానికి గమనించిన ఇందిరా ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం మూడు కాలేజీల విద్యార్థులను సర్ది చెప్పే ప్రయత్నం చేసినా.. మద్యం మత్తులో ఉన్న విద్యార్థులు పట్టించుకోకుండా బాహాబాహీకి దిగడంతో చేసేదేమీ లేక ఇంద్ర ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం మార్టూరు గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం అంకమ్మరావు సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకునేటప్పటికీ విద్యార్థులంతా దరూ ఎటువాళ్ళు అటు పారిపోయారు. దీంతో పోలీసులు గొడవకు గల కారణాలు ఆరా తీసే పనిలో పడ్డారు.

సింగిల్ విండోలో దరఖాస్తుల పరిష్కారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుండి సింగిల్ విండో ద్వారా వచ్చిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారని, సిఎం ఆశయాలకు అనుగుణంగా జిల్లాను పారిశ్రామికరంగంలో రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ శ్రీనివాస రావు, డిఆర్‌డిఎ పిడి టి.వసుంధర, డిటిసి ఆర్.సుశీల, కాలుష్య నియంత్రణమండలి ఈఈ రాఘవ రెడ్డి, ఎల్‌డిఎం రమేష్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మదన్ మోహన్, ఎపిఎస్ఎఫ్‌సి బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంకు ప్రారంభం

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండలంలోని కలనూతల ఎస్సీ కాలనీలో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకును బుధవారం ప్రారంభించారు. సొసైటీ డైరెక్టర్ బిషప్ రెవ.డాక్టర్ గుర్రం శేఖర్ తాగునీటి బోర్‌ను ఏర్పాటు చేసి వాటర్ ట్యాంక్ కట్టించారు. ఇందుకు సహకరించిన దాత, అమెరికా దేశస్తుడు స్కాట్ కామ్ పెన్, పెద్దారవీడు ఎంపీడీవో ఎస్.జాన్ సుందరరావు ట్యాంకును ప్రారంభించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాబర్ట్ ఎ.జోసఫ్, జెఎల్ఎం సొసైటీ ట్రెజరర్ సునీత రూత్ బెన్ని, కోఆర్డినేటర్ ఎంఎస్ విజయకుమార్, సూపర్‌వైజర్లు సింగా ఎసన్న, బుట్టి దిలీప్‌కుమార్, భూతపాటి సాల్మన్, తిమ్మిరి బానుచందర్, మాచర్ల కోటేశ్వరావు, కటికల సాల్మన్, చిలక యోసేపు, చిలక పోలయ్య, కటికల సామేలు, యద్దనపూడి ఆంబ్రోస్, కటికల దావీదు పాల్గొన్నారు.

పొరపాట్లు, పొరపొచ్చాలకు తావివ్వొద్దు

- ఎన్డీయే కూటమి పాలన ఆదర్శంగా నిలవాలి
- ప్రకాశం సమగ్రాభివృద్ధిలో భాగస్వాములవుదాం
- సమన్వయ కమిటీ సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి ఆనం దిశానిర్దేశం

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మంత్రి ఆనం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎన్‌డిఏ కూటమి నేతలు పొరపాట్లు, పొరపొచ్చాలకు తావివ్వడన్ని, సమన్వయంతో ముందుకు సాగాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి సూచించారు. ఒంగోలు రాం నగర్ 2వ లైన్‌లోని ఎంపి మాగుంట కార్యాలయంలో టిడిపి-జనసేన- బిజెపి ఒంగోలు పార్లమెంట్ సమన్వయ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. సమావేశానికి టిడిపి జిల్లా అధ్యక్షులు, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు. జిల్లాలో ప్రధాన సమస్యలు, రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజక వర్గ ఇన్‌చార్జిలు, జనసేన పార్టీ, బిజెపి నాయకులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. కూటమి గెలుపు కోసం పని చేసిన జనసేన, బిజెపికి కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని బిజెపి నేతలు కోరారు. ప్రతీ నియోజకవర్గంలో ఆ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యే కూటమి నేతలతో కలిసి ముందుకు సాగాలని సమావేశం దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. ఇటీవల ఒంగోలులో టిడిపి-జనసేన పార్టీ నేతల మధ్య మాటల యుద్ధంపై చర్చ జరగగా, పొరపొచ్చాలు లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీయే కూటమి పాలన అందరికి ఆదర్శం కావాలన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రాజెక్టులతో పాటు ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్టుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఎన్‌డిఏ కూటమి నేతలు సంయమనం పాటించాలని, ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కార దిశగా కృషి చేయాలన్నారు. సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, ఒంగోలు, గిద్దలూరు, సంతనూతలపాడు, మార్కాపురం, కనిగిరి, కందుకూరు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, ముత్తుముల అశోక్ రెడ్డి, బిఎన్ విజయకుమార్, కందుల నారాయణరెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జులు గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్ బాబు, కడియాల లలిత్ సాగర్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు పాల్గొన్నారు.

మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్

ఇన్‌చార్జి మంత్రిని కలిసిన కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలెక్టర్ తమీమ్ అన్సారియా గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఒంగోలు పార్లమెంట్ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు గురువారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఒంగోలు వచ్చారు. సమావేశంలో అనంతరం ఎన్ఎస్‌పి అతిథి గృహంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రిని కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. తరువాత జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జిల్లా అభివృద్ధిపై కలెక్టర్, ఎస్‌పి, సంయుక్త కలెక్టర్‌తో చర్చించారు. నవంబర్ 4వ తేదీ జరగనున్న జిల్లా సమీక్షా సమావేశం(డిఆర్‌సి)పై కలెక్టర్‌తో ఇన్‌చార్జి మంత్రి చర్చించారు.

ప్రజలందరికీ మంత్రి స్వామి దీపావళి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దీపావళి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు రాష్ట్ర సాంఘిక సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధులు, సచివాలయాలు, వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి తెలిపారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకుంటారన్నారు. ప్రజలు రాష్ట్రంలో వైసిపి చీకటి పాలన తరిమేసి ప్రజా పాలనకు నాంది పలికారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతోందన్నారు.

'ఉచిత గ్యాస్'పై

లబ్ధిదారులకు సహకరించండి

అధికారులకు కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కలెక్టర్ తమీమ్‌అన్సారియా

జిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం విషయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా అన్ని విధాలా సహకరించాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, గ్యాస్ పంపిణీ దారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ తమీమ్‌అన్సారియా సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి వివిధ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దీపం-2 పథకంలో అర్హులైన పేద కుటుంబాలకు సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేసేందుకు ఈనెల 31 నుండి శ్రీకారం చుట్టనుందన్నారు. అర్హత ఉన్న లబ్ధిదారుల్లో ఈకేవైసీ చేసుకోని వారు వెంటనే చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి పద్మశ్రీ, ఐఓసిఎల్ నోడల్ అధికారి భాస్కర్ రావు, ఐఓసి, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీ పరిశీలన

జిల్లాలో దీపం-2 పథకంలో అర్హులైన గ్యాస్ కనెక్షన్లకు లబ్ధి చేకూరనుందని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఉదయం జెసి ఒంగోలు నగరంలోని రాంనగర్‌లోని ద్వారకామయి గ్యాస్ ఏజెన్సీ కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి పద్మశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

విధులకు హాజరైనా జీతం ఇవ్వలేదు..

మార్టూరు ఎంపిడీవోపై ఈవోపీఆర్డీ ఫిర్యాదు

ప్రజాశక్తి-మద్దిపాడు

ప్రతిరోజూ విధులకు హాజరైనా జీతం ఇవ్వలేదని, మార్టూరు ఎంపిడీవోపై చర్యలు తీసుకోవాలని ఈవోపిఆర్ డి.క.రఘుబాబు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కార్యాలయ విధులకు హాజరై ఎప్పటికప్పుడు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి రిపోర్టులు పంపిస్తున్నానని తెలిపారు. అదేవిధంగా పంచాయతీల సమస్యలపై వివిధ శాఖాధిపతులకు తన కార్యాలయం నుండి రెగ్యులర్‌గా ఉత్తర, ప్రత్యుత్తరములు జరుగుతున్నప్పటికీ గతంలో మద్దిపాడు ఎంపీడీవోగా విధులు నిర్వహించి ప్రస్తుతం బాపట్ల జిల్లా మార్టూరు మండలం ఎంపిడీవోగా పని చేస్తున్న వై.శ్రీనివాసరావు తనకు అటెండెన్స్ రిజిస్టర్‌లో ఆబ్సెంట్ అని ఒకసారి, ఒడి అని ఒకసారి రాసి తనకు ఆగస్టు నెల జీతం మాత్రం చెల్లించి, సెప్టెంబర్ నెల జీతం చెల్లించ లేదన్నారు. అదేవిధంగా తన ఛాంబర్‌లో తాను లేని సమయంలో కర్టన్, రాడ్లను తొలగించారని చెప్పారు. మండల పరిషత్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి దగ్గర ఉండాల్సిన అటెండెన్స్ రిజిస్టర్ ఎంపిడీవో దగ్గర ఉంచుకొని తను కార్యాలయంలో ఉన్న సమయంలోనే అది తన సమక్షంలో మాత్రమే కార్యాలయ సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం పెట్టాలని ఎంపీడీవో నిబంధన విధించడం ఆయన వ్యవహార శైలికి నిదర్శనం ఉన్నారు. అధికార దుర్వినియోగం చేసిన ఎంపిడీవోపై విచారణకు ఆదేశించి, తగిన చర్యలు తీసుకోవాలని ఈవోపీఆర్డీ రఘుబాబు ఫిర్యాదులో పేర్కొన్నారు. కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.